# చైతన్యరథం





సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

తెలుగుజాతి ప్రయోజనాల కోసం, యువత భవిత కోసం ఆనాడు హైదరాబాద్‌లో నేను వేసిన ఐటీ పునాదులు, వాటి ఫలితాలను గుర్తించిన ఐటీ ప్రొఫెష నల్స్, ఇతరులు సైబర్ టవర్స్ రజతోత్సవాన్ని జరుపు కోవడం ఎంతో సంతోషకరం

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## ఢిల్లీ వెళ్లిన లోకేష్

### చంద్రబాబు కేసులపై న్యాయనిపుణులతో చర్చలు

టీడీపీ యువనేత నారా లోకేశ్ ఢిల్లీ వెళ్లారు. కోర్టు కేసులకు సంబంధించి ఢిల్లీలో ఆయన న్యాయ నిపుణులతో సంప్రదించనున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై తీర్పు వెలువడాల్సి ఉంది. ఈ కేసుతో పాటు చంద్రబాబుపై ఉన్న ఇతర కేసుల గురించి కూడా సీనియర్ లాయర్లతో లోకేశ్ చర్చించనున్నారు.

# ఎన్టీఆర్ టు చంద్రబాబు

# నాటి ప్రభంజనం.. నేడు పునరావృతం



- 14 గంటలు ప్రయాణించి ఇంటికి చేరిన చంద్రబాబు
- దారి పొడవునా తెదేపా అధినేత పట్ల వెల్లడైన ప్రజావిశ్వాసం, అభిమానం
- ఈ ప్రజా ప్రభంజన పరిణామంపై ఆసక్తికర చర్చ
- వార్ వన్ సైడా?... అంతేగా అంటున్న పరిశీలకులు

స్వర్గీయ ఎన్టీఆర్ రాజకీయ అరంగేట్రం ఒక సంచలనాన్ని సృష్టించింది. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పటి నుంచీ వినూత్నరీతిలో ఆయన రాష్ట్రమంతా కలియతిరిగారు. ఎన్టీఆర్ పర్యటనలు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజా ప్రభంజనాన్ని సృష్టించాయి. దారి పొడవునా ప్రజలు ఆయనకు నీరాజనం పట్టారు. సభలకు ఎన్టీఆర్ రాక కోసం గంటలు, రోజుల తరబడి ఆలస్యమైనా ప్రజలు వేచి ఉన్నారు. ఎన్టీఆర్ ప్రసంగాలకు వచ్చిన అశేష స్పందన.. వాటిని స్వయంగా చూసిన, విన్న వారందరి మనస్సుల్లో ఇప్పటికీ చిరస్మరణీయంగా నిలిచింది.

- మిగతా 2లో..

## హైదరాబాద్‌లో చంద్రబాబుకు ఘనస్వాగతం



- బేగంపేట విమానాశ్రయానికి భారీగా తరలివచ్చిన అభిమానులు
- జూబ్లీహిల్స్ వరకు కార్లు, బైక్‌లపై అనుసరించిన వైనం
- రోడ్లకు ఇరువైపులా నిలబడి జై బాబు నినాదాలు చేసిన జనం

4

## బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం పున: ప్రారంభం

అమరావతి, చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ ప్రచారం కార్యక్రమం పున:ప్రారంభమయ్యింది. బుధవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం విశేషాలను వివరిస్తున్నారు. రాజమహేంద్రవరంలో జరిగిన మినీ మహానాడు తర్వాత టిడిపి ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పేరుతో పొందుపరచిన ఆరు అంశాలపైన ఒక్కో కుటుంబానికి కలుగనున్న లబ్దిని వివరిస్తూ, వాటి అమలు పట్ల హామీ ఇస్తూ చంద్రబాబు సంతకంతో కూడిన బాండ్‌ను అందజేస్తున్నారు. 45 రోజుల పాటు జరగనున్న ఈ ప్రచార కార్యక్రమం ద్వారా కోటి ఇళ్లలో మూడు కోట్ల మందిని చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బుధవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి నేతలు, కార్యకర్తలు ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటికెళ్లి చంద్రబాబు సంతకంతో కూడిన హామీ బాండ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది.



### మద్యం స్కామ్ అంటూ చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టడం సిగ్గుచేటు: ఏలూరి



6

చంద్రబాబుకు జన నీరాజనంతో

## వణుకుతున్న జగన్ ముఠా!

**వైసీపీ నేతలు సిగ్గు, శరం వదిలేశారు: అచ్చెన్నాయుడు**

- భూమ్మీద తానే అపరమేధావిని అన్నట్లు సజ్జల తీరు
- చంద్రబాబును చూసేందుకు వచ్చిన జన ప్రభంజనంతో వైసీపీ నేతల్లో వణుకు
- ప్రజాబలం ఉన్న నాయకుడు చంద్రబాబు
- ఎన్ని అక్రమ కేసులు పెట్టినా టీడీపీ జెండాలోని నూలు పోగును కూడా పీకలేరు

4



# ఎన్టీఆర్ టు చంద్రబాబు

# నాటి ప్రభంజనం.. నేడు పునరావృతం

- 14 గంటలు ప్రయాణించి ఇంటికి చేరిన చంద్రబాబు
- దారి పొడవునా తెదేపా అధినేత పట్ల వెల్లడైన ప్రజావిశ్వాసం, అభిమానం
- ఈ ప్రజా ప్రభంజన పరిణామంపై ఆసక్తికర చర్చ
- వార్ వన్ సైడా?... అంతేగా అంటున్న పరిశీలకులు



స్వర్గీయ ఎన్టీఆర్ రాజకీయ అరంగేట్రం ఒక సంచలనాన్ని సృష్టించింది. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పటినుంచీ వినూత్నరీతిలో ఆయన రాష్ట్రమంతా కలియతిరిగారు. ఎన్టీఆర్ పర్యటనలు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా ప్రభంజనాన్ని సృష్టించాయి. దారి పొడవునా ప్రజలు ఆయనకు నీరాజనం పట్టారు. సభలకు ఎన్టీఆర్ రాక కోసం గంటలు, రోజుల తరబడి ఆలస్యమైనా ప్రజలు వేచి ఉన్నారు. ఎన్టీఆర్ ప్రసంగాలకు వచ్చిన అశేష స్పందన.. వాటిని స్వయంగా చూసిన, విన్న వారందరి మనస్సుల్లో ఇప్పటికీ చిరస్మరణీయంగా నిలిచింది. ఆయనకు వచ్చిన విశేష ప్రజాస్పందనను గమనించిన రాజకీయ నాయకులు, పరిశీలకులు, పత్రికల వారు 9 నెలల్లో జరగనున్న ఎన్నికల్లో తెదేపా ఘన విజయం తథ్యమని ముందుగానే తీర్పు ఇచ్చారు. ఆ ముందస్తు తీర్పుని వాస్తవం చేస్తూ 1983లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మున్నెన్నడూ రాష్ట్రంలో చూడని విధంగా తెదేపా భారీ విజయాన్ని సాధించడంతో నందమూరి తారక రామారావు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యా రు. ఇదంతా కేవలం 9 నెలల్లోనే. ఎన్టీఆర్ సృష్టించిన ప్రభంజనం స్థాయికి ఆ భారీ విజయం ఒక సంకేతం.

### ఎన్టీఆర్ విశేషత

నందమూరి తారక రామారావు జన్మతహా స్ఫురద్రూపి. దాదాపు 4 దశాబ్దాల పాటు తెలుగు చలనచిత్ర రంగంలో మకుటంలేని మహారాజులాగా భాసిల్లారు. పలు సాంఘిక, పౌరాణిక, జానపద చిత్రాల్లో కథానాయకుడిగా నటించి, సమకాలీన సామాజిక, రాజకీయ విలువలను, పురాణాల విశిష్టతను ప్రజల మనసుకు హత్తుకునేలా వివరించి ప్రజల ఆలోచనల్లో మార్పుకు కారణభూతులయ్యారు. రాముడిగానో, కృష్ణుడిగానో, ఎన్టీఆర్ చిత్రపటం లేని ఇల్లు తెలుగునాట ఉండదు. తెలుగు భాషపై ఆయనకున్న పట్టు, అనర్గళ వాక్చాతుర్యం ఎన్టీఆర్ కు ఉన్న అదనపు ఆకర్షణలు.

### నాటి రాజకీయ నేపథ్యం

ఆ రోజుల్లో అప్పటి ప్రభుత్వాలు ప్రజలకు అందించిన పాలన, రాజకీయ విలువలు, తెలుగుజాతికి దీర్ఘకాలంగా ఎదురవుతున్న అవమానాలు, తిండి.. గుడ్డ..గూడు సామాన్యునికి అందని దుర్భరపరిస్థితులు రాష్ట్రప్రజల మనసుల్లో నైరాశ్యాన్ని, నిరసనను కలిగించాయి. ఈ స్థితిని మార్చడానికి రాజకీయ అరంగేట్రం చేసిన ఎన్టీఆర్ ఆ పరిస్థితులను ప్రజలకు వివరిస్తూ పరిష్కారాలు చూపిన విధానం అప్పటి ప్రభంజనానికి ఎంతగానో తోడ్పడ్డాయి. పలు రకాలుగా కరిస్మాటిక్ లీడరైన ఎన్టీఆర్ నాడు సృష్టించిన ప్రభంజనం మరోసారి పునరావృత మవటం దుర్లభం అనుకొన్నారు.

### నేటి ప్రభంజనం

అక్టోబర్ 31 తెలుగురాష్ట్రాల రాజకీయ చరిత్రలో ఒక చిరస్మరణీయమైన రోజు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అక్రమంగా రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో 52 రోజుల నిర్బంధం అనంతరం తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదలై స్వేచ్ఛావాయువులు పీల్చిన రోజు. ఎన్టీఆర్ సృష్టించిన ప్రభంజనం 40 ఏళ్ల తర్వాత పునరావృతమైన రోజు. ఈ ప్రభంజనానికి కారణం నారా చంద్రబాబు నాయుడు.

భాషా పరంగా.. ఆకర్షణీయత పరంగా.. ప్రసంగ పాటవ పరంగా... గత కీర్తి పరంగా.. ఎన్టీఆర్‌కు చంద్రబాబు సరితూగరు. అయినా.. మంగళవారం సాయంత్రం రాజమహేంద్రవరం జైలు నుంచి విడుదలై విజయవాడ సమీపంలోని ఉండవల్లిలో తమ నివాసగృహానికి చేరేదాకా సాగిన ఆయన రోడ్డు ప్రయాణం ఆసాంతం ఒక నూతన ప్రజా ప్రభంజనాన్ని ఆవిష్కరింపచేసింది.

రెండున్నర గంటలపాటు మాత్రమే సాగవలసిన చంద్రబాబు రోడ్డు ప్రయాణం 14 గంటలపాటు సుదీర్ఘంగా కొనసాగింది. ఆయన బెయిల్ పై విడుదల కానున్నారన్న వార్త వెలువడిన అనతికాలంలోనే వేలాదిమంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జైలు వద్దకు చేరుకున్నారు. పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా జైలు పరిసర ప్రాంతమంతా జనసందోహంగా మారింది. చంద్రబాబు నడుచుకుంటూ జైలు నుంచి బయటకు కాలిడగానే అక్కడి వాతావరణమంతా ఉద్వేగభరితమైంది. 52 రోజుల తర్వాత జైలు గది నుంచి జనహృదయాల్లోకి వస్తున్న చంద్రబాబుని చూసి ఆ మధురక్షణాల కోసం ఎదురుచూసిన వారంతా కన్నీటి పర్యంతమయ్యారు. ప్రతి ఒక్కరూ ఆయన్ని స్వయంగా కలిసి ఆత్మీయ కరచాలనంతో ఆలింగనం చేసుకోవాలనుకున్నారు. అయితే.. అక్కడి పరిస్థితుల దృష్ట్యా, అందరికీ ఆ అవకాశం దక్కలేదు. జైలు గేటు దాటి బయటకు వచ్చిన చంద్రబాబు తనకు స్వాగతం పలకడానికి వచ్చిన అశేష ప్రజానీకాన్ని చూసి కొద్ది క్షణాల పాటు భావోద్వేగానికి గురయ్యారు.

### దారిపొడవునా జన నీరాజనం

మంగళవారం సాయంత్రం 4.15 గంటలకు జైలు నుంచి బయటకు వచ్చిన చంద్రబాబు తనకు స్వాగతం పలకడానికి వచ్చిన వారిని కలిసి, క్లుప్తంగా ప్రసంగించి ఉండవల్లికి బయలుదేరగా రాజమహేంద్రవరం నగరం దాటడానికే 2 గంటలకు పైగా సమయం పట్టింది. నగరవాసులంతా దారిపొడవునా జై చంద్రన్నా.. లాంగ్ లివ్ చంద్రన్నా.. మేము మీతోనే చంద్రన్నా అంటూ నినదిస్తూ, పూలు చల్లుతూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ ఉద్వేగంతో తమ సంఘీభావాన్ని తెలియచేశారు. ఇదే ఆత్మీయత, ఉద్విగ్నత, ఉత్తేజం దారి పొడవునా పెల్లుబికాయి. చంద్రబాబు పయనిస్తున్న జాతీయ రహదారిపై ఎడతెరిపి లేకుండా ఉప్పెనలా ఉప్పొంగిన జనాభిమానం, అనాటి ఎన్టీఆర్ ప్రభంజనాన్ని తలపింపచేసింది. దారి పొడవునా... మంగళవారం రాత్రంతా ప్రజలు చంద్రబాబు రాకకోసం పలుచోట్ల ఎదురుచూస్తూ తమ సంఘీభావాన్ని తెలియచేశారు. ప్రతి చోటా వేలాదిమంది.. ముఖ్యంగా మహిళలు 52 రోజుల తర్వాత జనబాహుళ్యంలోకి వచ్చిన చంద్రబాబుని చూడాలని ఆత్రుతతో వేచి ఉన్నారు.

### ఇంటికి చేరడానికి 14 గంటలు

ఇటీవలి కాలంలో తన వాడి, వేడి ప్రసంగాలతో చంద్రబాబు ప్రజలను ఆకర్షించడాన్ని అందరూ గమనించారు. ఆయన సభలకు, రోడ్ షోలకు జనం భారీ సంఖ్యలో హాజరు కావడం సర్వత్రా గమనించారు. అయితే.. మంగళవారం సాయంత్రం నుండి బుధవారం ఉదయం వరకు సాగిన చంద్రబాబు రోడ్డు ప్రయాణం సందర్భంగా వెల్లువెత్తిన ప్రజా ప్రభంజనం ఆయన సుదీర్ఘ రాజకీయ చరిత్రలో కలికితురాయి అని పలువురు రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. ఈ ప్రజా ప్రభంజనం నడుమ చంద్రబాబు ఉండవల్లిలోని స్వగృహానికి బుధవారం ఉదయం 6 గంటలకు చేరుకున్నారు. అంటే.. 14గంటల సుదీర్ఘ ప్రయాణం. ఈ పరిణామం నవ్యాంధ్ర రాజకీయ చరిత్రలో ఒక నూతన అధ్యాయానికి కారణభూతమవుతుందని పలువురి విశ్వాసం.

### నాటి ప్రభంజనం ఎలా పునరావృతమైంది?

స్వర్గీయ ఎన్టీఆర్ తో పలు విషయాల్లో సారూప్యత లేకపోయినా, తన విశిష్టతలతో చంద్రబాబు కూడా ఒక కరిస్మాటిక్ లీడర్‌గా రూపొందారని సామాజిక, రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసి చంద్రబాబు దార్శనికతతో రూపొందించి అమలుచేసిన పాలసీలు, పథకాలు, ఆయన చేసిన నిరంతర శ్రమ, పలురంగాల్లో సాధించిన సత్ఫలితాలు, అయన వ్యక్తిగత నడవడిక, విలువలు, సుపరిపాలన అందించడం కోసం ఆయన పడిన ఆరాటం, రైతాంగం, మహిళలు, యువత, బడుగు బలహీన వర్గాలు, మైనారిటీల అభ్యున్నతి కోసం ఆయన చూపిన తాపత్రయం, ప్రపంచస్థాయి రాజధాని అమరావతికోసం అయన చేసిన కృషి, దేశవిదేశాల్లో అయనకున్న గౌరవ ప్రతిష్టలు, సాంకేతిక విజ్ఞానాన్ని ప్రజాశ్రేయస్సు కొరకు ఉపయోగించుకున్న వైనం చంద్రబాబుని ఒక బ్రాండ్ గా రూపొందించాయని.. తత్ఫలితంగా ప్రజల్లో ఆయనకు విశ్వాసంతో కూడిన ఒక సుస్థిర స్థానం దక్కిందని పరిశీలకుల విశ్లేషణ.

రాష్ట్రంలో నెలకొన్న అరాచక పరిస్థితుల నేపథ్యంలో.. చంద్రబాబుని ఎలాగైనా దీర్ఘకాలం జైల్లో ఉండేలా చేయడం కోసం పాలకులు పన్నిన కుట్రకు వ్యతిరేకంగా ప్రజల్లో గూడుకట్టిన ఆగ్రహం, వ్యతిరేకత, చంద్రబాబు పట్ల ఉన్న సదభిప్రాయం ఆయన జైలు నుంచి విడుదలైన సందర్భంగా నిర్భీతితో బహిరంగంగా వ్యక్తమై జనప్రభంజనంగా మారిందని పరిశీలకుల అభిప్రాయం.

### ఈ ప్రభంజనం దేనికి సంకేతం?

ఈ ప్రభంజనం చంద్రబాబు కాన్వాయ్ ను జాతీయ రహదారిపై దాదాపు 25 ప్రధాన కూడళ్లలో ఆగిపోయే పరిస్థితులు కల్పించింది. ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాల మీదుగా సాగిన చంద్రబాబు సుదీర్ఘ ప్రయాణం సందర్భంగా దారిపొడవునా వెల్లివిరిసిన ప్రజాభిమానం, తదనంతర పరిణామాలు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి.

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రభుత్వ అరాచక, అవినీతి, అసమర్థ, విధ్వంసకర, విద్వేషపూరిత పాలనకు వ్యతిరేకంగా ప్రజల మనస్సుల్లో నిక్షిప్తమై ఉన్న తీవ్ర వ్యతిరేకతకు ఈ ప్రభంజనం అద్దం పట్టిందని.. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పలు సమస్యలకు పరిష్కారం చూపి, జగన్ రెడ్డి నిర్వాకాల వలన కునారిల్లుతున్న నవ్యాంధ్ర పునర్నిర్మాణం కేవలం చంద్రబాబుతోనే సాధ్యమని ప్రజల మనసుల్లో బలంగా పాతుకుపోయిన దృఢమైన అభిప్రాయానికి సాక్ష్యమని విశ్లేషకులు అంటున్నారు.

చంద్రబాబు సృష్టించిన 14గంటల ప్రభంజనం త్వరలో జరగనున్న ఎన్నికల తీర్పుకు స్పష్టమైన ముందస్తు సంకేతమని పరిశీలకుల మనోగతం. ఈ ప్రభంజనంతో వార్ వన్ సైడ్ అని నిర్ధారణ అయ్యిందని... చంద్రబాబుతోనే ప్రజలు ఉంటారని స్పష్టమైందని వారి లోతైన విశ్లేషణ.

### ఉండవల్లికి చంద్రబాబు ప్రయాణ వివరాలు

1. మంగళవారం సాయంత్రం 4.45 గంటలకు రాజమండ్రి నుండి ప్రారంభం

| | | |
|---|---|---|
| 2. | 6.45 | : వేమగిరి |
| 3. | రాత్రి 7.15 | : జొన్నాడ |
| 4. | 7.40 | : రావులపాలెం |
| 5. | 8.00 | : సిద్దాంతం |
| 6. | 8.20 | : పెరవలి |
| 7. | 8.40 | : తణుకు |
| 8. | 9.30 | : తాడేపల్లిగూడెం |
| 9. | 9.50 | : ఉంగుటూరు |
| 10. | 11.00 | : ఏలూరు శివారు |
| 11. | 11.50 | : కలపర్రు |
| 12. | 12.10 | : హనుమాన్ జంక్షన్ |
| 13. | 1.00 | : పొట్టిపాడు టోల్ ప్లాజా |
| 14. | 1.30 | : గన్నవరం |
| 15. | 2.20 | : నిడమానూరు |
| 16. | 2.35 | : ఎనికేపాడు |
| 17. | 2.50 | : ప్రసాదంపాడు |
| 18. | 3.30 | : రామవరప్పాడు |
| 19. | 4.45 | : బెంజిసర్కిల్ |
| 20. | బుధవారం తెల్లవారుజాము | |
| | 5.15 | : పోలీస్ కంట్రోల్ రూమ్ |
| 22. | 5.30 | : వినాయక గుడి సెంటర్ |
| 22. | 5.45 | : ఉండవల్లి |

## కస్టడీలో నన్ను హింసించిన అధికారులపై చర్యలు తీసుకోండి

### ప్రధాని మోదీకి ఎంపీ రఘురామ లేఖ

న్యూఢిల్లీ: తనపై జరిగిన కస్టోడియల్ టార్చర్‌కు సంబంధించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణ రాజు లేఖ రాశారు. కస్టడీలో తనపై హింసకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తనపై దాడి జరిపిన అధికారుల్లో ఐపీఎస్ అధికారులు పీవీ సునీల్ కుమార్, పీఎస్ఆర్ ఆంజనేయులు ఉన్నారని ఫిర్యాదు చేశారు. తనపై జరిగిన దాడిపై సీబీఐ, ఎన్ఐఏల దర్యాప్తుకు ఆదేశించేలా లోకసభ నేతగా ప్రధాని తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ కమిటీ ద్వారా కూడా తనపై జరిగిన దాడి పట్ల విచారణ జరిపించాలని రఘురామ లేఖలో పేర్కొన్నారు.

## కోట్ల మంది ప్రార్థనలతో చంద్రబాబు బయటకు వచ్చారన్న దర్శకేంద్రుడు



హైదరాబాద్: రాజమండ్రి జైలు నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు బెయిల్‌పై విడుదల అవ్వడంపై ప్రముఖ సినీ దర్శకుడు కే రాఘవేంద్ర రావు సంతోషం వ్యక్తం చేశారు. కొన్ని కోట్ల మంది ప్రజల ప్రార్థనలతో చంద్రబాబు బయటకు రావడం సంతోషంగా ఉందని అన్నారు. చంద్రబాబుకు భగవంతుడు మంచి ఆరోగ్యం, ఆయుష్షును ఇవ్వాలని కోరుకుంటున్నా నని చెప్పారు. కొత్త ఉత్సాహంతో మీతో కలిసి అడుగులు వేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

## చంద్రబాబుకు బెయిల్ రావడం సంతోషంగా ఉంది: జయప్రద

### కక్షపూరిత రాజకీయాలతోనే జైలుకు పంపారని విమర్శ

న్యూఢిల్లీ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో జైలునుంచి నిన్న చంద్రబాబు విడుదలయ్యారు. ఈ నేపథ్యంలో ప్రముఖ సినీ నటి జయప్రద స్పందిస్తూ...చంద్రబాబుకు బెయిల్ రావడం సంతోషంగా ఉందని చెప్పారు. కక్షపూరిత రాజకీయాలతోనే చంద్రబాబును జైలుకు పంపారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలు, ఆశీర్వాదంతో చంద్రబాబుకు బెయిల్ వచ్చిందని అన్నారు. చంద్రబాబుకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని భగ వంతుడిని కోరుకుంటున్నానని చెప్పారు. ఇలాంటి అరెస్టులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు.

# సీఐడీ పిటిషన్‌పై వాదనలు పూర్తి

## చంద్రబాబు బెయిల్ షరతులపై తీర్పు రిజర్వ్



అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మధ్యంతర బెయిల్ కండిషన్స్‌పై సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పును ఏపీ హైకోర్టు రిజర్వ్ చేసింది. సీఐడీ పిటిషన్ బుధవారం హైకోర్టులో విచారణకు రాగా... చంద్రబాబు తరపు న్యాయవాదాలు కౌంటర్ దాఖలుచేశారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును రిజర్వ్ చేశారు. శుక్రవారం(3 న) ఉత్తర్వులు ఇస్తామని న్యాయమూర్తి తెలిపారు.

**చంద్రబాబు తరఫు వాదనలు:**

చంద్రబాబు కోర్టు ఉత్తర్వులు ఎక్కడా అతిక్రమించ లేదు. చంద్రబాబు మాట్లాడటం అనేది ఆయన ప్రాథమిక హక్కులలో భాగమే తప్ప కోర్టు ఉత్తర్వుల అతిక్రమణ కాదు. జైలు శిక్ష పడిన వారికి కూడా మీడియాతో మాట్లాడే అవకాశం గతంలో కోర్టులు కల్పించాయి. సీఐడీ చెబుతున్న షరతులు ఆయన హక్కులు హరించే విధంగా ఉన్నాయి. చంద్రబాబు మధ్యంతర బెయిల్‌ఈ కేసు దర్యాప్తుపై ఎటువంటి ప్రభావం చూపుతుందో సీఐడీ అధికారులు చెప్పలేకపోతున్నారు అంటూ బాబు లాయర్లు తెలిపారు.

**సీఐడీ వాదనలు:**

జైలు నుంచి బయటకు వచ్చి చంద్రబాబు మీడియాతో మాట్లాడారంటూ ఆ వీడియో క్లిప్పింగ్‌లను పెన్ డ్రైవ్‌లో కోర్టుకి సీఐడీ ఇచ్చింది. కోర్టు అర్డర్ ఉన్న తర్వాత కూడా చంద్రబాబు మీడియాతో మాట్లాడారని కోర్టుకు చెప్పింది. 13గంటల పాటు జైలు నుంచి రాజమండ్రి నుంచి ర్యాలీగా చంద్రబాబు విజయవాడ వచ్చారన్నారు. ర్యాలీలు నిర్వహించవద్దని కోర్టు ఆదేశాలు ఉన్నాయని చెప్పినా చేశారని తెలిపింది. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

# వాళ్లకి ఓ రూలు.. ఏపీటీడీసీ కి మరో రూలా..

## రుషికొండ భవనాలపై కేంద్రానికి విశ్రాంత ఐఏఎస్ లేఖ



విశాఖ: రుషికొండపై ఏపీ హైకోర్టు తీర్పును ఉటంకిస్తూ కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ కార్యదర్శి లీలానందన్‌కు విశ్రాంత ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ లేఖ రాశారు. రుషికొండ నిర్మాణాలపై గతంలోనే మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన చెప్పారు. తీరప్రాంత నియంత్రణ జోన్(సీఆర్‌జెడ్) పరిధిలో ఏపీటీడీసీ ఉల్లంఘనలకు పాల్పడినట్లు స్పష్టమైందని తెలిపారు.

భవనాలు పర్యాటకులకు కాకుండా సీఎం కార్యాలయ ఏర్పాటుకేనని స్పష్టమైంది. పర్యాటకుల కోసం కాకుండా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. గతంలో కేరళలోని కొచ్చిలో మరడు ప్లాట్ల విషయంలోనూ భవనాల కూల్చివేతకు సుప్రీంకోర్టు ఆదేశించింది. మరడు ప్లాట్ల యజమానులకు ఒక నియమం... ఏపీటీడీసీకి మరో నియమమా అని శర్మ ప్రశ్నించారు. మంగళవారం హైకోర్టు ఇచ్చిన తీర్పును జత చేస్తూ కేంద్రానికి ఆయన లేఖ రాశారు.





# వైసీపీలోనే అన్ని రకాల కళాకారులున్నారు..

## వారికి వైఎస్ఆర్ అచీవ్‌మెంట్ అవార్డులు ఇవ్వాలని మద్దిపట్ల ఎద్దేవా



అమరావతి: వివిధ రంగాలలో ప్రముఖులను గుర్తించి వైఎస్ఆర్ అచీవ్‌మెంట్ అవార్డులు అందజేస్తున్న సీఎం జగన్‌రెడ్డి తన క్యాబినెట్ లోని మంత్రులు, ఎమ్మెల్యేలల్లో ఉన్న కళను కూడా గుర్తించి వారికి అవార్డులు ఇవ్వాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాశ్ ఎద్దేవా చేశారు. రాత్రింబవళ్లు ఇసుక దోపిడీ చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డికి ఇసుక రత్న, తన శాఖ గాలికొదిలి కులాల మధ్య కుంపట్లు పెడుతున్న అంబటి రాంబాబుకు కుంపటి రత్న, తన స్థాయికి మించి వాగే జోగి రమేష్‌కి బడాయి రత్న, రోజాకి కోతల రత్న, పేకాట క్లబ్బులు నిర్వహిస్తున్న గుమ్మనూరు జయరాంకి జూద రత్న, పశువుల దాణాని సైతం బొక్కేస్తున్న సీదిరి అప్పలరాజుకు పశుదాణా రత్న, ఈ భూమ్మీద తానే జ్ఞానవంతుడున్నట్టు భావించు కుంటున్న సజ్జల రామకృష్ణారెడ్డికి అపరమేధావి రత్న, విజసాయిరెడ్డికి వసూళ్ల రత్న, పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి రౌడీ రత్న, కొడాలి నానికి బూతు రత్న, పేదల భూములు కబ్జా చేస్తున్న బియ్యపు మధుసూదనరెడ్డికి భూబకాసుర రత్న అవార్డులివ్వాలివ్వాలని సూర్య ప్రకాశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.







చైతన్యరథం

# హైదరాబాద్‌లో చంద్రబాబుకు ఘనస్వాగతం






హైదరాబాద్: తెదేపా అధినేత చంద్రబాబుకు హైదరాబాద్‌లో ఘన స్వాగతం లభించింది. రాజమహేంద్రవరం జైలు నుంచి విడుదలైన చంద్రబాబు... జన నీరాజనాల మధ్య బుధవారం ఉదయం ఉండవల్లిలోని తన నివాసానికి చేరుకున్నారు. అక్కడి నుంచి సాయంత్రం గన్నవరం విమానాశ్రయం నుంచి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా బేగంపేట విమానాశ్రయం వద్దకు భారీగా తరలివచ్చిన తెదేపా శ్రేణులు, అభిమానులు, ఐటీ ఉద్యోగులు జై చంద్రబాబు నినాదాలతో హోరెత్తించారు. కోర్టు షరతులు ఉండటంతో... చంద్రబాబు మీడియాతో మాట్లాడకుండానే కారులో నుంచే ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. వేలాది మంది అభిమానులు కార్లు, బైక్‌లపై చంద్రబాబు కాన్వాయ్‌ను అనుసరించారు. బేగంపేట నుంచి జూబ్లీహిల్స్ వరకు అభిమానులు రోడ్లకు ఇరు వైపులా నిల్చుని చంద్రబాబుకోసం వేచి చూశారు. బేగంపేట విమానాశ్రయం నుంచి నేరుగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్న చంద్రబాబును ఏఐజీ వైద్యుల బృందం కలిసింది.

చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచన మేరకు గురువారం ఉదయం 10గంటలకు చంద్రబాబు ఏఐజీ ఆసుపత్రికి వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయనకు అవసరమైన వైద్యపరీక్షలు చేయనున్నారు.















### చంద్రబాబుకు జన నీరాజనంతో

# వణుకుతున్న జగన్ ముఠా!

అమరావతి: చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్ట్‌పై వైసీపీ నేతల్ని ప్రజలు ఛీ కొడుతున్నా..ఇంకా సిగ్గు లేకుండా నోటికొచ్చినట్టు మాట్లాడుతూనే ఉన్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భూమ్మీద తానే అపరమేధావిని అన్నట్టు సజ్జల రామకృష్ణారెడ్డి భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. బెయిల్ పై విడుదలైన చంద్రబాబు నాయుడికి మద్దతు తెలిపేందుకు తరలి వచ్చిన జనసందోహాన్ని చూసి సీఎం జగన్ సహా వైసీపీ నేతలు వణికి పోతున్నారని బుధవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కోర్టు నిభంధనలున్నా చంద్రబాబుకు మద్దతు తెలిపేందుకు వేలాది మంది జనం వచ్చారు, అందుకే రాజమండ్రి నుంచి విజయవాడ రావటానికి 16 గంటలు పట్టింది. అదే కోర్టు నిభంధనలు లేకుంటే అంతకు నాలుగు రెట్లు జనం వచ్చేవారు. రాజమండ్రి నుంచి విజయవాడరావటానికి ఇకఎన్నిరోజులు పట్టేదో? కోర్టు నిభంధనలు ఉల్లంఘించకుండా చంద్రబాబునాయుడు కారులోనే ఉండి ప్రజలు, కార్యకర్తలకు చిరునవ్వుతో అభివాదంచేశారు. చంద్రబాబు నాయుడుకి మద్దతుగా ప్రజలు ర్యాలీ చేస్తే వైసీపీ నేతలకు ఇబ్బందేంటి?

చంద్రబాబు నాయుడుని, లోకేశ్‌ని చూస్తే వైసీపీ నేతలు ఎందుకింతగా వణికిపోతున్నారు? లోకేశ్ ఢిల్లీ వెళ్తే వైసీపీ నేతలు గల్లీల్లో పెడబొబ్బలు పెడుతున్నారు. చంద్రబాబు నాయుడు బెయిల్ పై బయటకొస్తే వైసీపీ నేతలు ఎందుకు భయపడుతున్నారు. చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి 52 రోజులు జైల్లో నిర్బంధించారు, బెయిల్ రాకుండా అనేక కుట్రలుచేశారు. స్కిల్ కేసులో చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేసి ఇన్ని రోజులైనా ఒక్క అధారం సేకరించలేకపోయారు. ఇప్పుడు మద్యంలో అక్రమాలంటూ చంద్రబాబునాయుడుపై మరో అక్రమ కేసుపెట్టారు. ప్రజా బలం ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు. ఎన్ని కేసులు పెట్టినా టీడీపీ జెండా దారంలోని నూలుపోగును కూడా పీకలేరు. మరో 5 నెలల తర్వాత వైసీపీ నేతల్ని ప్రజలు రాష్ట్రం నుంచి తరిమికొట్టడం ఖాయమని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

### వైసీపీ నేతలు సిగ్గు, శరం వదిలేశారు: అచ్చెన్నాయుడు

## చంద్రబాబు ఇంటికి చేరిన వేళ

# కుటుంబసభ్యుల భావోద్వేగం





రాజమహేంద్రవరం కేంద్రకారాగారం నుంచి విడుదలై 14.30 గంటల నిర్విరామ ప్రయాణం అనంతరం బుధవారం ఉదయం 5.45గంటల ప్రాంతంలో టీడీపీ అధినేత చంద్రబాబు ఉండవల్లిలోని నివాసానికి చేరుకున్నారు. నిర్విరామంగా సుదీర్ఘ ప్రయాణంతో చంద్రబాబునాయుడు కొంత అలసినట్లుగా కనిపించారు. ఇంటికి చేరుకున్న సమయంలో ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు భావోద్వేగానికి గురయ్యారు. కేసులో అక్రమంగా ఇరికించారంటూ తీవ్ర అవేదన వ్యక్తం చేశారు. పలువురు కుటుంబసభ్యులు చంద్రబాబును ఆలింగనం చేసుకుని కన్నీరు పెట్టుకున్నారు. ఈ క్రమంలో చంద్రబాబు కూడా ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. వారికి ఆయన ధైర్యం చెప్పారు. అంతా మంచే జరు గుతుందని... ధైర్యంగా ఉండాలని సూచించారు.తొలుత ఇంటికి చేరుకున్న అనంతరం సతీమణి భువనేశ్వరితో కలిసి చంద్రబాబు పూజలు నిర్వహించారు. చంద్రబాబు ఉండవల్లి నివాసానికి రాగానే అప్పటికే అక్కడికి భారీగా చేరుకున్న నాయకులు, కార్యకర్తలు, అమరావతి రైతులు, మహిళలు జై చంద్రబాబునాయుడు, లాంగ్ లివ్ చంద్రన్న అంటూ నినాదాలతో హెూరెత్తించారు. ఉండవల్లి నివాసం వద్ద గుమ్మడి కాయలతో దిష్టితీస్తూ అమరావతి మహిళలు నీరాజనాలు పట్టారు. కరకట్ట నుంచి చంద్రబాబు నివాసం వరకు అమరావతి రైతులు పూలబాట పరిచారు.

– ఉండవల్లి











# మద్యం స్కామ్ అంటూ చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టడం సిగ్గుచేటు: ఏలూరి

- స్కిల్ కేసులో మధ్యంతర బెయిల్ వస్తుందని తెలిసే చంద్రబాబుపై మద్యం అక్రమ కేసు
- ప్రివిలేజ్ ఫీజు తగ్గించారనే ఆరోపణ పచ్చి అబద్ధం
- ఎన్నికల సమయంలో లేబుల్ రిజిస్ట్రేషన్ల కోసం కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చారనడం కూడా అవాస్తవమే
- డిస్టిలరీలకు అనుమతులపై ఆరోపణలు నిరాధారం
- నాలుగేళ్లలో కల్తీ మద్యం అమ్మకాలతో రూ.24వేల కోట్లు దిగమింగిన జగన్‌రెడ్డి
- నిస్సిగ్గుగా చంద్రబాబుపై నిందలేస్తూ, తన మద్యం దోపిడీని ప్రజలకు కప్పిపుచ్చాలనుకుంటున్నాడు



అమరావతి: రాష్ట్రంలో గత నాలుగేళ్లలో కల్తీ మద్యం అమ్మకాలతో రూ.24వేల కోట్లు దిగమింగిన జగన్‌రెడ్డి, నిస్సిగ్గుగా టీడీపీ ప్రభుత్వంపై, చంద్రబాబుపై నిందలేస్తూ, తప్పుడు కేసులు పెడుతూ తన మద్యం దోపిడీని కప్పిపుచ్చుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నాడని టీడీపీ నేత, శాసనసభ్యుడు ఏలూరి సాంబశివ రావు ఆరోపించారు. జగన్మోహన్‌రెడ్డి కుట్రతో, కక్ష సాధింపుతో చంద్రబాబుపై స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపాడని విమర్శించారు. ఆ కేసుని నిరూపించలేక ఇటు ప్రజల్లో, అటు న్యాయస్థానంలో తీవ్రంగా అవమానపడి, ఆ కేసులో చంద్రబాబు మధ్యంతర బెయిల్ పై బయటకు వస్తాడని ముందే పసిగట్టి టీడీపీ అధినేతపై మొన్నటికి మొన్న హడావిడిగా గత ప్రభుత్వ హయాంలో మద్యం కంపెనీలకు అనుమతుల్లో అక్రమాలంటూ మరో తప్పుడు కేసు నమోదు చేశాడని దుయ్యబట్టారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో రిమాండ్ ఖైదీగా చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడే జగన్ రెడ్డి అతని జేబు సంస్థ సీఐడీ, టీడీపీ అధినేతపై ఫైబర్ నెట్, ఇన్నర్ రింగ్ రోడ్, అంగళ్లు ఘటనలకు సంబంధించిన పీటీ వారెంట్‌లు దాఖలు చేసిందన్నారు. అవి చాలవన్నట్లు తాజాగా చంద్రబాబుపై మద్యం కేసు నమోదు చేశారు. కల్తీమద్యాన్ని రాష్ట్రంలో విచ్చలవిడిగా అమ్మిస్తూ, వైసీపీ నేతలు.. మంత్రులతో మద్యం వ్యాపారం చేయిస్తూ.. ఆడబిడ్డల మానప్రాణాలను తన మద్యం మాఫియాకు బలిచేస్తున్న జగన్మోహన్‌రెడ్డి, సిగ్గులేకుండా చంద్రబాబు పై మద్యం కేసు పెట్టించాడని ఏలూరి మండిపడ్డారు.

## ఏరికోరి వాసుదేవరెడ్డిని తెచ్చుకున్నదే చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టడానికి

రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న మద్యం మాఫియా వెనకున్న పాత్రధారితో తప్పుడు ఆరోపణలు చేయించి, ఈ ప్రభుత్వం చంద్రబాబుపై మద్యం కేసు పెట్టించింది. వాసుదేవరెడ్డి అనే అతను 2009 బ్యాచ్‌కు చెందిన ఐ.ఆర్.టీ.ఎస్ (ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్) అధికారి. తెలంగాణకు చెందిన సదరు అధికారికి రాష్ట్రం గురించి, ఇక్కడి ప్రజలు.. వారి సమస్యల గురించి ఏమాత్రం తెలియదు. జగన్ అధికారంలోకి రాగానే, తన మద్యం దోపిడీకి పనికొస్తాడని ఏరికోరి వాసుదేవరెడ్డిని రాష్ట్రానికి తీసుకొచ్చాడు. అతన్ని ఏరికోరి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా... డిస్టిలరీస్ కార్పొరేషన్ చైర్మన్‌గా జగన్మోహన్ రెడ్డి నియమించాడు. తన ధన దాహంతో రాష్ట్రంలో కల్తీ మద్యం అమ్మిస్తున్న జగన్మోహన్ రెడ్డి.. అతని దోపిడీకి సహకరిస్తూ, దాదాపు 40 లక్షల మంది పేదలు అనారోగ్యం పాలవ్వడానికి, వారి కుటుంబాలు రోడ్డున పడటానికి, 30వేల ప్రాణాలు మద్యం మహమ్మారికి బలైపోవడానికి కారణమైన వాసుదేవరెడ్డి కలిసి, మద్యం కంపెనీల అనుమతులకు సంబంధించి తప్పు జరిగిందంటూ చంద్రబాబుపై ఆరోపణలు చేయడం.. తప్పుడు కేసులు పెట్టడం నిజంగా సిగ్గు చేటు. జగన్ తన దోపిడీ కోసం తీసుకొచ్చిన నూతన మద్యం విధానం వల్ల ప్రభుత్వ ఖజానాకు ఎలాంటి ఆదాయం రాకపోయినా, తాడేపల్లి ప్యాలెస్ కు మాత్రం వేలకోట్లు చేరాయి. రాష్ట్రంలో జరిగే మద్యం అమ్మకాల ద్వారా తాడేపల్లి ప్యాలెస్ కు వేల కోట్లు చేరడం వెనకున్న ప్రధాన వ్యక్తి అయిన వాసుదేవ రెడ్డి తీరుపై.. గతప్రభుత్వ నిర్ణయాలను అతను తప్పుపట్టడంపై అతని వైఖరి తెలిసిన వారంతా నవ్వుకుంటున్నారు. ఏదో రకంగా గతంలో ఉన్న టీడీపీ ప్రభుత్వంపై బురదజల్లాలి..చంద్రబాబుని ప్రజల్లో పలుచన చేయాలనే వాసుదేవరెడ్డి స్టేట్‌మెంట్ ఆధారంగా టీడీపీ అధినేతపై జగన్ రెడ్డి తప్పుడు కేసు పెట్టించాడు. అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యాన్ని రాష్ట్రంలో లేకుండా చేస్తానని, పేదల ప్రాణాలు కాపాడతానని ఎన్నికలకు ముందు చెప్పిన జగన్మోహన్ రెడ్డి, నేడు అదే మద్యంపై వచ్చే ఆదాయంతో ప్రభుత్వాన్ని నడిపే దుస్థితికి వచ్చాడు. అలాంటి వ్యక్తి మద్యం టెండర్లలో చంద్రబాబు తప్పుచేశాడని చెప్పడం...వాసుదేవరెడ్డి లాంటి తప్పుడు వ్యక్తి ఫిర్యాదు ఆధారంగా చంద్రబాబుపై కేసు పెట్టడం నిజంగా హాస్యాస్పదమని ఏలూరి విమర్శించారు.

## మద్యం టెండర్లలో చంద్రబాబు తప్పు చేశాడనడం సిగ్గుచేటు

గత ప్రభుత్వం రాష్ట్రంలో అమలుచేసిన మద్యం పాలసీలో వినియోగదారుడికి తనకు నచ్చిన మద్యం కొనుక్కునే ఛాయిస్ ఉండేది. ఆ మద్యం కూడా తక్కువ ధరకు లభించేది. కానీ నేడు జగన్ రెడ్డి పాలనలో అంతా రివర్స్. అధికధర పెట్టినా నచ్చిన బ్రాండ్ దొరకదు. జగన్ తన కమీషన్ల కోసం, తన బినామీలతో అమ్మించే కల్తీ మద్యం తప్ప రాష్ట్రంలో మరే బ్రాండ్ల మద్యం దొరకడం లేదు. ముఖ్యమంత్రి.. తనకు కమీషన్లు ఇచ్చే మద్యం కంపెనీలు తయారుచేసే నాసిరకం మద్యాన్ని మాత్రమే రాష్ట్రంలో విక్రయిస్తున్నాడు. తన దోపిడీ కోసం ఏపీ బీ.సీ.ఎల్ ను, డిస్టిలరీస్ కార్పొరేషన్ ను వాడుకోవడం కోసం ఏకంగా ఆ రెండు విభాగాలను వాసుదేవరెడ్డికి కట్టబెట్టిన జగన్.. అతని ద్వారా ప్రభుత్వం అమ్మే మద్యం ద్వారా తన దోపిడీ కొనసాగిస్తున్నాడు. అమ్మేదే కల్తీ మద్యం.. అదికూడా ఎక్కువ ధరకు. ఆ కల్తీ మద్యం తయారుచేసేది.. సరఫరా చేసేది.. అమ్మేది అంతా జగన్..అతని మద్యం మాఫియానే. ఈ విధంగా కేవలం మద్యం అమ్మకాలతోనే జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లలో రూ.24వేల కోట్ల వరకు దిగమింగాడు. వైసీపీ ప్రభుత్వ మద్యం మాఫియాపై ప్రధాన ప్రతిపక్షమైన టీడీపీ ప్రజలసాక్షిగా అనేక పోరాటాలు చేసింది. కేంద్రప్రభుత్వ సంస్థలకు ఫిర్యాదు కూడా చేసింది. అయినా జగన్ మద్యం మాఫియాపై చర్యలు లేవని ఏలూరి ఆరోపించారు.

## టీడీపీ హయాంలో ఎలాంటి అవతవకలకు అవకాశమివ్వలేదు

టీడీపీ ప్రభుత్వంలో మద్యం పాలసీ మొత్తం ఎంతో పారదర్శకంగా అమలైంది. టెండర్లు పిలవడం దగ్గర నుంచీ, దుకాణాలు అప్పగించే వరకు మొత్తం ప్రక్రియ అంతా మంత్రుల కమిటీ, ఐఏఎస్ అధికారుల కమిటీ, రిటైర్డ్ ఐఏఎస్‌లు, రిటైర్డ్ చీఫ్ జస్టిస్‌లు, చార్టెడ్ అకౌంటెంట్లు ఇలా ఎందరో నిష్ణాతులైన వ్యక్తుల పర్యవేక్షణలో, వారి సిఫార్సులతో ప్రతి నిర్ణయం ఎంతో పారదర్శకంగా అమలైంది. ఎక్కడా ఎలాంటి చిన్న తప్పుకు కూడా అవకాశం లేకుండా నాడు టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలో మద్యం పాలసీని అమలుచేసింది. దానివల్ల ఏపీలో నాణ్యమైన మద్యమే, అందుబాటు ధరల్లో లభించిందని ఏలూరి తెలిపారు.

## ముందు రాష్ట్రంలోని మద్యం అక్రమాలపై సీబీఐ విచారణ కోరాలి

రాష్ట్రంలో జరుగుతున్న మద్యం మాఫియా.. జగన్ సాగిస్తున్న దోపిడీపై టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చాడన్న అక్కసుతో.. తన కక్ష సాధింపుల్లో భాగంగానే ప్రభుత్వం చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టించింది. ఈ ప్రభుత్వం నిజంగా మద్యం టెండర్లు.. అమ్మకాలు.. మద్యం తయారీలో ఎలాంటి తప్పు చేయకుంటే, తక్షణమే రాష్ట్రంలో జరుగుతున్న మద్యం వ్యాపారంపై సీబీఐ విచారణ కోరాలి. వాసుదేవ రెడ్డి నిజంగా నిజాయితీపరుడే అయితే అతని నేతృత్వంలో మద్యం వ్యాపారానికి సబంధించి తీసుకున్న ప్రతి నిర్ణయం.. జరిగిన ప్రతివ్యవహారంపై కూడా ప్రభుత్వం సీబీఐ విచారణ కోరాలి. పేదల రక్త మాంసాలు అమ్ముకుంటూ మద్యం వ్యాపారం సాగిస్తున్న ముఖ్యమంత్రి, రాష్ట్రంలోని మద్యం దుకాణాల్లో ఎందుకు నగదురహిత చెల్లింపులు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలి. మద్యం అమ్మకాలపై వచ్చే సొమ్ము లో ఖజానాకు చేరుతున్నది ఎంతో.. తాడేపల్లికి చేరుతున్నది ఎంతో తేలాలంటే తక్షణమే జగన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి సీబీఐ విచారణకోరాలని సాంబశివ రావు డిమాండ్ చేశారు.

### ఎస్పీవై డిస్టిలరీస్ కోసం నిబంధనలు అతిక్రమించడంపై ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారు?

కానీ నేడు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం, ముఖ్యమంత్రి బంధువుల కోసం ఎస్పీవై డిస్టిలరీస్ కోసం అడ్డగోలుగా నిబంధనలు అతిక్రమించింది. దాదాపు 14లక్షల లీటర్ల మద్యం ప్యాకింగ్ జరుగుతోంది. రాష్ట్రంలోని ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అమ్మే కల్తీ మద్యంలో ఎక్కువభాగం ఎస్పీవై డిస్టిలరీస్ నుంచే వస్తోంది. దీనిపై జగన్మోహన్‌రెడ్డి.. వాసుదేవ రెడ్డి ఏం సమాధానం చెబుతారు? నాటి ప్రభుత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేసిన అజయ్ కల్లంరెడ్డి సిఫార్సుల మేరకు తీసుకున్న నిర్ణయాలను నేడు జగన్ ప్రభుత్వంలో కింది స్థాయి అధికారిగా ఉన్న వాసుదేవరెడ్డి ఎలా తప్పుపడతారు? ఒక వేళ తప్పు పడితే అజయ్ కల్లం రెడ్డిని వదిలేసి...కేవలం చంద్రబాబే అన్నింటికీ బాధ్యుడని జగన్ ప్రభుత్వం ఆరోపించడం కక్ష సాధింపుకాక మరేమిటని ఏలూరి ప్రశ్నించారు.

# జగన్ ప్రభుత్వం చేస్తున్న నిరాధార ఆరోపణలు.. వాస్తవాలు

**ఆరోపణ-1: మద్యం టెండర్లకు సంబంధించిన ప్రివిలేజ్ ఫీజు తగ్గించారు**

వాస్తవం: టీడీపీ ప్రభుత్వంలో అధికారులుగా ఉన్న అజయ్ కల్లం రెడ్డి.. మరికొందరు ఐఏఎస్ అధికారులు కలిసి నాడు మద్యం వ్యాపారం చేసే చిన్నచిన్న వ్యాపారుల అభ్యర్థన మేరకు ఆనాడు ప్రివిలేజ్ ఫీజు తగ్గించారు. కానీ మద్యం దుకాణాల కు సంబంధించిన అప్లికేషన్ ఫీజును నాటి ప్రభుత్వం రూ.2 లక్షలుగా నిర్ణయించడంతో తద్వారా రూ.1800 కోట్ల ఆదాయం ఒక్క సంవత్సరంలోనే ప్రభుత్వ ఖజానాకు జమ అయ్యింది. అలానే అడిషనల్ ఎక్సైజ్ ట్యాక్స్ 35 శాతం విధించడం వల్ల, ప్రభుత్వానికి ఎక్కువగా అదనపు ఆదాయం వచ్చింది. ప్రభుత్వ ఆదాయం పెరగడానికే నాటి ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం వ్యవహరించింది. నాటి రాష్ట్రప్రభుత్వ నిర్ణయాన్ని సమీక్షించే అధికారం ఏపీబీసీఎల్ ఎండీగా ఉన్న వాసుదేవరెడ్డి లాంటి కింది స్థాయి అధికారికిలేదు. కింది స్థాయి వ్యక్తి ప్రభుత్వ పాలసీలు, నాటి విధానాలను తప్పుపట్టడం ముమ్మాటికీ ఈ ప్రభుత్వ రాజకీయ కుట్రలో భాగమే. ఒకవేళ నిజంగా నాటి ప్రభుత్వ నిర్ణయం తప్పే అయితే, ఆ నిర్ణయాన్ని అమలు చేసిన నాటి ప్రభుత్వం లో ఉన్న ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ కల్లం రెడ్డి కూడా దోషి అవుతారు. నేడు జగన్ ప్రభుత్వంలో కీలక స్థానంలో ఉన్న అజయ్ కల్లంరెడ్డిపై మాత్రం ఏపీ సర్కార్ ఎలాంటి చర్యలు తీసుకోదు. కేవలం జగన్, అతని ప్రభుత్వం ఎంపిక చేసినవారిపైనే తప్పుడు కేసులు పెడుతూ... వారినే ఇరికించాలని చూస్తోందని ఏలూరి తప్పుబట్టారు.

**ఆరోపణ-2 : ఎన్నికల సమయంలో లేబుల్ రిజిస్ట్రేషన్ కోసం నాటి ప్రభుత్వం కొన్ని కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చింది.**

వాస్తవం: అది చాలా సింపుల్ ప్రాసెస్. అప్పటికే మద్యం దుకాణాల లైసెన్స్ పొందిన వారు ఎవరైనా సరే, ప్రభుత్వానికి రూ.లక్ష పూచీకత్తు సమర్పించి లేబుల్ రిజిస్ట్రేషన్ పొందవచ్చు. అదే తప్పు అయితే మరి నేడు వైసీపీ ప్రభుత్వం దాదాపు 100కు పైగా మద్యం బ్రాండ్లకు ఎలా అనుమతి ఇచ్చింది?

**ఆరోపణ-3: డిస్టిలరీల ఏర్పాటుకు సంబంధించిన అనుమతుల్లో పీఎంకే, విశాఖ డిస్టిలరీస్ విషయంలో తప్పు చేశారు**

వాస్తవం: డిస్టిలరీలకు అనుమతులకు సంబంధించి నాటి ప్రభుత్వం ఒక కమిటీని నియమించి, ఆ కమిటీ సూచనల ప్రకారమే వ్యవహరించింది. ఆ కమిటీలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు, రిటైర్డ్ న్యాయమూర్తులు, చార్టెడ్ అకౌంటెంట్లు సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రం విడిపోయాక.. తెలంగాణలో ఎక్కువ డిస్టిలరీలు ఉండి.. ఇక్కడ తక్కువ ఉండటంతో ఇక్కడి అవసరాల మేరకు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే వ్యవహరించి, అన్ని అర్హతలున్న సంస్థలకు అనుమతులు ఇచ్చారు.

జగన్ ప్రభుత్వం చెప్పిన పీఎంకే డిస్టిలరీస్, విశాఖ డిస్టిలరీలు ప్రస్తుతం ఈ ప్రభుత్వంలోని పెద్దల అధీనంలోనే కొనసాగుతున్నాయి. ఆనాడు రాయలసీమ ప్రాంతంలో ఖాయిలా పడిన ఒక పెద్ద డిస్టిలరీ అభ్యర్థన మేరకు వారికి వాయిదాల పద్ధతిలో ప్రభుత్వానికి సొమ్ము చెల్లించే వెసులుబాటు కల్పించారు. ఆ నిర్ణయం కూడా కేబినెట్లో చర్చించే తీసుకున్నారు. ఆ డిస్టిలరీలో పనిచేసే ఉద్యోగులు.. వెనుకబడిన ప్రాంతంలోని పరిస్థితి దృష్ట్యానే నాడు ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఏలూరి వివరించారు.

చైతన్యరథం

## జడ శ్రవణ్ కుమార్‌కు చంద్రబాబు కృతజ్ఞతలు

అమరావతి: అక్రమ అరెస్టు, రిమాండ్ సమయంలో తనకు మద్దతుగా నిలిచిన జై భీమ్ భారత్ పార్టీ అధినేత జడ శ్రవణ్ కుమార్‌కు టీడీపీ అధినేత చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అన్యాయాన్ని ఎదిరించడంలో తనకు మద్దతివ్వాలని జడ శ్రవణ్ కుమార్ ను ఫోన్‌లో చంద్రబాబు వ్యక్తిగతంగా కోరారు. తనకు సహకరించిన ప్రతిఒక్కరికి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## చంద్రబాబు విడుదల సంతోషకరం: ఆదిశేషగిరిరావు

హైదరాబాద్: టీడీపీ అధినేత చంద్రబాబు బెయిల్‌పై విడుదల కావటం పట్ల సినీ నిర్మాత ఘట్టమనేని ఆదిశేషగిరిరావు సంతోషం వ్యక్తం చేశారు. చంద్రబాబు అదే శక్తి, ఉత్సాహంతో ఇంటికి తిరిగి రావడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా తెలుగు ప్రజలకు ఎక్కువ కాలం సేవ చేసేందుకు ముందుగా ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కోరారు. రాజకీయాల్లో మీ విలువ, మీ సేవ, మీరు చేసిన అభివృద్ధి ని అభిమానులు ప్రపంచ వ్యాప్తంగా స్మరణకు తెచ్చుకున్నారు. ఇది అసాధారణం. ఒక నాయకుడిని చేసిన అభివృద్ధి కారణంగా గుర్తు చేసుకోవటం జీవించి ఉన్నప్పుడు ఏ భారతీయ రాజకీయ నాయకుడికి సాధ్యం కాని విషయం. త్వరలోనే వ్యక్తిగతంగా కలుస్తానని ఆదిశేషగిరిరావు తెలిపారు.

## ఢిల్లీలోనూ వైసీపీ రంగుల పిచ్చి

### ఏపీ భవన్ అధికారుల తీరుపై విమర్శలు

న్యూఢిల్లీ: ఢిల్లీలోనూ వైసీపీ రంగుల పిచ్చి బయటపడింది. ఏపీ భవన్ లో రాష్ట్రావతరణ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా అధికారులు వ్యవహరించిన తీరు విమర్శలకు తావిచ్చింది. ప్రభుత్వ కార్యక్రమంలా కాకుండా వైసీపీ కార్యక్రమం అనే రీతిలో ఏపీ భవన్‌ను అలంకరించారు. అధికారిక కార్యక్రమంలో వైసీపీ రంగులతో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. వైసీపీ నేతల ప్రాపకం కోసం ఏపీ భవన్ అధికారుల పాకులాడారనే విమర్శలు వెల్లువెత్తాయి. చివరకు జాతీయ జెండా ఎగరవేసే స్తంభానికి సైతం వైసీపీ రంగులు వేశారు. అధికారిక కార్యక్రమంలో పార్టీ రంగుల జెండాలేంటని పలువురు విస్మయం వ్యక్తం చేశారు.

## టీడీపీ నేతలకు ముందుగానే దీపావళి

### చంద్రబాబుకు బెయిల్‌పై విష్ణుకుమార్ రాజు వ్యాఖ్య

విశాఖ: తెలుగుదేశం అధినేత చంద్రబాబుకు మధ్యంతర బెయిల్‌పై ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్ రాజు కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుకు 53 రోజుల తర్వాత బెయిల్ రావడం సంతోషంగా ఉందని, న్యాయం గెలిచిందన్నారు. బాబు సుఖ సంతోషాలతో.. నిండూ నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. టీడీపీ నేతలకు ముందుగానే దీపావళి వచ్చిందన్నారు. సీఎం జగన్ మీద ఉన్న కేసులకు శిక్ష పడితే 53 ఏళ్లపాటు జైల్లో ఉంటారని విష్ణుకుమార్ రాజు అన్నారు

## ఐఆర్ఆర్ కేసులో నారాయణ పిటిషన్ 15కు వాయిదా

అమరావతి: రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) అలైన్‌మెంట్ వ్యవహారంలో సీఐడీ తనపై నమోదు చేసిన కేసు ను కొట్టేయాలని, ముందస్తు బెయిల్ ఇవ్వాలని మాజీ మంత్రి నారాయణ దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణను హైకోర్టు ఈ నెల 15వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసు బుధవారం విచారణకు రాగా వాదనలు వినిపించేందుకు సీఐడీ తరపు న్యాయవాదులు సమయం కోరారు. దీంతో హైకోర్టు విచారణను ఈ నెల 15వ తేదీకి వాయిదా వేసింది.

### జగన్ కేసుల విచారణలో జాప్యం జరుగుతోందంటూ..

## సుప్రీంకోర్టులో రఘురామకృష్ణరాజు పిటిషన్

న్యూఢిల్లీ: ఏపీ ముఖ్యమంత్రి జగన్‌పై కేసులకు సంబంధించి నర్సాపురం ఎంపీ రఘురామకృష్ణరాజు తాజాగా సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ కేసుల్లో విచారణను తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి బదిలీచేయాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. జగన్ కేసులపై తెలంగాణ సీబీఐ కోర్టులో జాప్యం జరుగుతోంది. ఈ కేసులను సీబీఐ కోర్టు 3,071 సార్లు వాయిదా వేసింది. జగన్ ప్రత్యక్షంగా హాజరుకాకుండా సీబీఐ కోర్టు మినహాయింపు ఇచ్చింది. వందల కొద్దీ డిశ్చార్జి పిటిషన్లు వేశారు. డిశ్చార్జ్ పిటిషన్లతో కేసు విచారణ జాప్యం జరిగే అవకాశం ఉంది' అని రఘురామ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ భట్టీ ధర్మాసనం శుక్రవారం విచారణ జరపనుంది.

# మహనీయుల చరిత్ర గర్వకారణం

- ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ అశోక్‌బాబు
- పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులర్పించిన టీడీపీ నేతలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండి రాకేష్ అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అశోక్ బాబు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు రాష్ట్ర అవతరణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన 58 రోజుల పాటు అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించారు.. ఇటువంటి మహనీయుల చరిత్రను గుర్తు చేసుకోవడం గర్వకారణమని కొనియాడారు. ఆయన ఫోటోకు పూలదండ వేసి ఘనమైన నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అనగాని సత్యప్రసాద్, ఏలూరి సాంబశివరావు, ఏలూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఏలూరు నియోజకవర్గం ఇంచార్జ్ బడేటి చంటి, పుంగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ చల్లా బాబు, టీడీపీ కార్యదర్శులు, ఏ.వి. రమణ, బుచ్చి రాంప్రసాద్, తెనాలి మాజీ మున్సిపల్ ఛైర్మన్ పెండ్యాల వెంకట్రావ్, ఎన్నారై సెల్ కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్, ఆహ్వాన కమిటీ సభ్యులు హసన్ భాష, గుంటూరు కార్పొరేటర్ బాబు, గుంటూరు వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు వెంకట రత్నం, ఆర్యవైశ్య నాయకులు తుమ్మలపెంట శ్రీనివాస్, తలాను శేఖర్, నందిపాటి నరసింహారావు, సాయిరాం, మువ్వల శ్రీనివాస్, మహేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ సీఐడీ చీఫ్, ఏఏజీ పొన్నవోలుపై చర్యలు తీసుకోవాలంటూ హైకోర్టులో పిల్

అమరావతి: ఏపీ సీఐడీ చీఫ్ ఎన్ సంజయ్, అడిషనల్ అడ్వకేట్ జనరల్ (ఏఏజీ) పొన్నవోలు సుధాకర్ రెడ్డిపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ హైకోర్టు లో ఓ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు సత్యనారాయణ వేసిన పిల్‌పై బుధవారం విచారణ జరిగింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసు వ్యవహారం దర్యాప్తులో ఉండగా.. ప్రజాధనం దుర్వినియోగం చేసి పలు ప్రాంతాల్లో వారిద్దరూ మీడియా సమావేశాలు ఏర్పాటు చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. చార్జిషీట్ దాఖలు చేయకుండా, విచారణ ముగియక ముందే ఇలా చేయటం ద్వారా ప్రజా ధనం వృథా అయిందని న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. అయితే ప్రజాధనం ఎంత వృథా అయిందో వివరాలు తెలపాలని న్యాయస్థానం కోరింది.

సమాచార హక్కు (ఆర్టీఐ) ద్వారా వివరాలు అడిగినా ఇవ్వడం లేదని లాయర్ తెలిపారు. కోర్టు అనుమతితో మరోమారు ఆర్టీఐ ద్వారా వివరాల కోసం దరఖాస్తు చేయాలని హైకోర్టు సూచిస్తూ.. తదుపరి విచారణ వచ్చే వారానికి వాయిదా వేసింది.

### పురావస్తు శాఖ అనుమతి లేకుండా

## మండపాలు ఎలా తొలగిస్తారు

### టీటీడీపై పురందేశ్వరి విమర్శ

తిరుపతి: పురావస్తు శాఖ అనుమతి లేకుండా మండపాలను ఎలా తొలగిస్తారని టీటీడీని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి నిలదీశారు. రెండు అంశాలకు సంబంధించి టీటీడీకి పురందేశ్వరి తీవ్ర హెచ్చరిక చేశారు. బుధవారం అలిపిరిని సందర్శించిన అనంతరం పురంధేశ్వరి మీడియాతో మాట్లాడుతూ.. తిరుమలలోని పార్వేటి మండపం తొలగించి, యథాతథంగా నిర్మిస్తామని చెప్పి ఇష్టానుసారంగా చేశారని.. ఇప్పుడు తిరుపతిలోని అలిపిరి వద్ద మండపాన్ని తొలగిస్తామంటున్నారని మండిపడ్డారు.

75 సంవత్సరాలు పూర్తి అయిన మండపాలను తొలగించాలంటే పురవస్తుశాఖ అనుమతి, పర్యవేక్షణ తప్పనిసరి అని చెప్పారు. కానీ తిరుమలలో అలా జరగలేదన్నారు. అలిపిరి వద్ద ఉన్న మండపం నిర్మించి 500 సంవత్సరాలకంటే ఎక్కువే అయ్యిందని తెలిపారు. అలిపిరిలోని మండపాన్ని ఏమి చేయాలన్నా... తప్పనిసరిగా ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా పర్యవేక్షణలోనే చేయాలని... లేదంటే బీజేపీ తప్పకుండా ప్రతిఘటిస్తుందని హెచ్చరించారు.

## అసైన్డ్ భూముల కేసులో విచారణ ఈ నెల 10కి వాయిదా

అమరావతి: రాజధాని అమరావతి అసైన్డ్ భూముల కేసును రీ ఓపెన్ చేయాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను రాష్ట్ర హైకోర్టు ఈ నెల 10 వ తేదీకి వాయిదా వేసింది. ఆ విషయంలో సీఐడీ తమపై దాఖలు నమోదు చేసిన కేసు కొట్టేయాలంటూ టీడీపీ అధినేత చంద్రబాబు, మాజీమంత్రి నారాయణ దాఖలు చేసుకున్న క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో గతంలోనే విచారణ పూర్తయింది. అంతకుముందు ఈ కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే విధించింది. క్వాష్ పిటిషన్‌పై విచారణ పూర్తయి తీర్పు కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఈ కేసులో కొత్త సాక్ష్యాలు వెలుగులోకి వచ్చాయి, కేసును రీ ఓపెన్ చేయాలంటూ సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ బుధవారం విచారణకు రాగా హైకోర్టు 10వ తేదీకి వాయిదా వేసింది.

### తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ వచ్చిన సందర్భంగా

# ఖతార్ టీడీపీ ఆధ్వర్యంలో భారీ సమావేశం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్ర బాబుకు మధ్యంతర బెయిల్ వచ్చిన సందర్భంగా ఖతార్‌లోని ప్రవాసులు పెద్దఎత్తున సంబరాలు జరుపుకున్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి బయటకు వచ్చి కుటుంబసభ్యులతో ఉన్న విజువల్ చూసి ప్రవాసులు కన్నీటి పర్యంతమయ్యారు .. చంద్రబాబు నోటివెంట వెలువడిన మాటలు ... ఏమి తమ్ముళ్లు.. ఎలా ఉన్నారు.. అన్న మాట చెవినపడ గానే ఖతార్‌లోని ప్రవాసులు పులకించిపోయారు.. చంద్రబాబు జైలునుంచి విడుదలైనారన్న సంతోషం, అక్రమకేసులో 50 రోజులకు పైబడి నిర్బంధించారన్న బాధ, కలగలిసిన ఉద్వేగం అందరి ముఖాలలో ప్రతిబింబించింది..

ఈ సందర్భముగా.. సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరు చంద్రబాబు కటవుట్లకు పాలాభిషేకం చేసారు.. ది బాస్ ఈస్ బ్యాక్ అని ముద్రించిన కేక్ కోసి ఒకరికొకరు తినిపించుకొన్నారు, స్వీట్స్ పంచుకొన్నారు.. ఈ సమావేశంలో, చంద్రబాబు అరెస్ట్ జరిగినరోజునుంచి ఈరోజు వరకు జరిగిన పరిణామాలపైనా ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న తెలుగుప్రజలు చర్చించుకొంటున్న కొన్నివిషయాలు చర్చకు వచ్చాయి.

లక్షలమంది విద్యార్థులకు ఉపయోగపడే స్కిల్ డెవెలెప్మెంట్ సెంటర్స్ ని ఏర్పాటుచేయడం తప్పా? ఒకవేళ కాంట్రాక్టు అప్పగించిన కంపెనీయో, వారి సబ్ కాంట్రాక్టర్లో తప్పుచేస్తే దానికి ముఖ్యమంత్రి బాధ్యులు ఎలా అవుతారు? కాబినెట్ లో చర్చించి తీసుకొన్న నిర్ణయాలకు ముఖ్యమంత్రిని బాధ్యుడిని చేసి కక్షసాధిస్తే.. ఇక దేశంలో ప్రతిపక్షాలు ఎలా మనుగడ సాధిస్తాయి? అధికారంలో ఉన్నవారంతా ఈ తరహాలో వ్యవహరిస్తే అది ప్రజాస్వామ్య మనుగడకి గొడ్డలిపెట్టు కదా? బడిత ఉన్నవాడిదే బర్రె అన్న చందంగా.. అధికారం ఉంటే పోలీస్ వ్యవస్థను ప్రతిపక్షంలో ఉన్నవారి పైన ప్రయోగిస్తే అది పెత్తందారీ స్వామ్యం అవుతుంది కానీ ప్రజాస్వామ్యం ఎలావుతుంది? ఈ విషయాలు ప్రజావేదికలపై చర్చించవలసిన సమయం అసన్నమయినదని .. విద్యావంతులు, మేధావులు, ప్రజాస్వామ్య వాదులు బయటకువచ్చి, రాష్ట్రంలో జరుగుతున్న విపరీత పోకడలను ప్రశ్నించాలని, మేధావులుగా ముద్రపడ్డవారు నీతివంతంగా వ్యాపారం చేస్తున్న వారిపై కాకుండా, ఈ దమనకాండ పైన వారి విస్పష్ట అభిప్రాయాలను ఇకనైనా చెప్పాలని, ప్రవాసులు వేడుకొన్నారు .. ప్రజలకు ఈ విషయాలు వివరించి చెప్పాలని తీర్మానించారు.





### చంద్రబాబు నాయుడు విడుదల సందర్భంగా

# ప్రత్యేక పూజలతో మొక్కుబడులు చెల్లించుకున్న టీడీపీ శ్రేణులు

అమరావతి: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జైలు నుండి విడుదలైన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నాయకులు, శ్రేణులు దేవాలయాల్లో ప్రత్యేక పొజలు జరిపించి, మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతపూర్ అర్బన్ లోని రుద్రంపేటలో ఉన్న రామాలయంలో సీతారాములు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావు శాటిపాక నుండి అంతర్వేది దేవస్థానం వరకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి సైకిల్ యాత్ర నిర్వహించారు. కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం ఎర్రగుడిలో ఇంఛార్జ్ కేఈ శ్యామ్ కుమార్ అధ్వర్యంలో శ్రీరామలింగేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఎమ్మిగనూరులో బీవీ జయనాగేశ్వర రెడ్డి అధ్వర్యంలో నందవరం గ్రామంలో గల అంజనేయ స్వామి దేవాలయం యందు 101 టెంకాయలు కొట్టారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం పుట్రేల గ్రామంలో మారెమ్మ తల్లి దేవస్థానంలో చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనకాపల్లిలో పీలా గోవింద సత్యనారాయణ అధ్వర్యంలో అనకాపల్లి పట్టణంలోని 81వ వార్డులో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొలతల పుణ్యక్షేత్రంలో పుత్తా చైతన్య రెడ్డి, పుత్తా లక్ష్మీ రెడ్డి ప్రత్యేక పూజలతో పాటు 1001 కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడి చెల్లించారు.















# ఏపీ హేట్స్ జగన్..ఎందుకంటే..!

రైతులకు మరింత మేలు చేస్తానని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి తన విధానాల ద్వారా వారిని అప్పుల్లో ముంచేశారు. రైతు ఆత్మహత్యల్లో దేశంలో మూడో స్థానంలో కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలో రెండో స్థానంలో రాష్ట్రాన్ని నిలిపారు. తన అవినీతి,అసమర్ధ విధానాల ద్వారా రైతులకు 51,700 కోట్ల రూపాయల నష్టాన్ని తెచ్చారు. వీటితో పాటు రైతులను జగన్ రెడ్డి ప్రభుత్వం ఏవిధంగా వంచించిందీ, వారు ఏవిధంగా నష్టపోయారో గణంకాలతో సహా టిడిపి ప్రచురించిన ఏపీ హేట్స్ జగన్ పుస్తకంలో వివరించారు.

## అన్నదాతను ఆత్మహత్యల పాలు చేశాడు

- రైతు రుణమాఫీ+అన్నదాత సుఖీభవ ద్వారా చంద్రన్న పాలనలో ఒక్కో రైతు రూ. 1,15,000 లబ్ది పొందగా, వీటిని రద్దు చేసి రైతు భరోసా పేరుతో రూ. 37,500 ఇచ్చి దగా చేస్తున్నారు.
- రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలో 3వ స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో ఉందని ఎన్‌సీఆర్‌బీ రిపోర్టు వెల్లడించింది.
- ఎక్కువ అప్పులున్న రైతు కుటుంబాల్లో ఏపీ దేశంలో మొదటి స్థానంలో వుంది. ఒక్కో రైతు కుటుంబంపై సగటున రూ. 2,45,554 అప్పు వున్నట్లు జాతీయ గణాంక సర్వే తెలిపింది.
- జగన్‌రెడ్డి పాలనలో నెలలు గడుస్తున్నా ధాన్యం బకాయిలు చెల్లించడం లేదు. ధాన్య సేకరణ తగ్గించారు. పంటలకు ఎంయస్‌పి ఇవ్వడం లేదు.

## 52 నెలలో వైకాపా మాఫియా రైతుల నుండి దోచుకున్నది...

| రైతన్నకు జరిగిన మొత్తం నష్టం వివరాలు | (రూ. కోట్లలో) |
|---|---|
| కోటి టన్నుల ధాన్యంపై (ఏడాదికి) | రూ. 4,200 కోట్లు నష్టం |
| రైతు భరోసాలో కోల్పోయింది | రూ. 11,500 కోట్లు |
| డీజిల్+ఎరువులు+పురుగు మందుల ధరల పెరుగుదల వల్ల + నాసిరకం విత్తనాలు | రూ. 7,000 కోట్లు |
| ఆక్వా దోపిడీ | రూ. 5,000 కోట్లు |
| హార్టికల్చర్ లో కోల్పోయింది | రూ. 5,000 కోట్లు |
| సున్నా వడ్డీ | రూ. 2,000 కోట్లు |
| ధాన్యం బకాయిలతో రైతులు కోల్పోయిన వడ్డీ | రూ. 2,000 కోట్లు |
| తుఫాన్ల వల్ల రైతన్నకు నష్టం | రూ. 15,000 కోట్లు |
| మొత్తం నష్టం | రూ. 51,700 కోట్లు |

- చంద్రన్న పాలనలో రూ. 3 లక్షల వరకు ఉన్న సున్నా వడ్డీ పరిమితినిజగన్ ఒక లక్షకు కోత కోశారు.
- రైతులకు 90%, ఎస్సీ, ఎస్టీలకు 100% సబ్సిడీతో చంద్రన్న ఇచ్చిన డ్రిప్, స్ప్రింక్లర్లను జగన్‌రెడ్డి రద్దు చేశారు.
- లీటరు పాలకు రూ. 4 బోనస్ ఇస్తాననే హామీపై జగన్ మాట తప్పాడు.
- అమరావతి రైతులపై 2,600 అక్రమ కేసులు పెట్టారు.

## కృష్ణా, గోదావరి, తుంగభద్ర జలాల్లో హక్కుల్ని కేంద్రానికి, పొరుగు రాష్ట్రాలకు ధారాదత్తం చేశాడు.

- పోలవరాన్ని రివర్స్‌పాలు చేసి నదుల అనుసంధానానికి గండికొట్టి రాష్ట్రాన్ని కరువు నిలయం చేశారు. 2016తో పోలిస్తే 2023లో 30 లక్షల ఎకరాలలో సాగుబడి తగ్గిపోయింది. రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు కరువు బారినపడడానికి కారణం సాగునీటి ప్రాజెక్టుల నిర్లక్ష్యమే కారణం.
- నాడు పట్టిసీమను ఒట్టిసీమ అని నిందలేశారు. ఈరోజు పట్టిసీమ రాష్ట్రానికి దిక్కయింది.
- సాగునీటి ప్రాజెక్టులపై చంద్రన్న రూ. 68 వేల కోట్లు ఖర్చు చేయగా, జగన్ దాన్ని రూ. 25 వేల కోట్లకు కోత కోశారు.
- కమిషన్ కోసం మోటార్లకు మీటర్లు పెడుతూ రైతు మెడకు ఉరి బిగిస్తున్నారు.

# జనంలోకి జన నాయకుడు,ఉప్పొంగిన జన సంద్రం!

ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడుకు హైకోర్టులో మధ్యంతర బెయిల్ లభించడంతో తెలుగుదేశం కార్యకర్తలు,అభిమానులు, శ్రేయోభిలాషుల్లో ఆనందోత్సాహాలు మిన్నంటాయి. దేశ, విదేశాలలో, వివిధ రాష్ట్రాలలోని చంద్రబాబు అభిమానులందరూ సంతోషంతో సంబరాల్లో మునిగితేలారు. 52 రోజులుగా చంద్రబాబు,ఆయన కుటుంబ సభ్యులు అనుభవించిన మనో వేదన సామాన్యమైనది కాదు.వర్ణించలేనిది. చంద్రబాబు జైలులో నుంచి బయటకు రాగానే గేటువద్ద కుటుంబ సభ్యుల భావోద్వేగాల మధ్య మనుమడు దేవాన్ష్ని చంద్రబాబు దగ్గరకు తీసుకున్న తీరు ఉద్విగ్న భరిత సన్నివేశం అందరినకి కంట నీరు తెప్పించింది. తనకు అండగా నిలచిన నాయకులను భావోద్వేగం తో అలింగనం చేసుకొంటూ,స్వాగతం చెప్పడానికి వచ్చిన అశేష కార్యకర్తలను, అభిమానులను ఆప్యాయంగా పలకరించారు చంద్రబాబు.కష్టాల్లో వున్నప్పుడు అండగా వుండి మీరు చూపించిన అభిమానాన్ని జీవితంలో మర్చిపోను అన్నారు.సంఘీభావం తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.కండీషన్లు లేక పోయివుంటే, రాజమండ్రి నుంచి అమరావతికి చంద్రబాబు రోడ్డు ప్రయాణం కని,విని ఎరుగని విధంగా జరిగి ఉండేది ఊరేగింపు. రెండు తెలుగు రాష్ట్రాలలోనూ వేడుకలు మరింత గొప్పగా జరిగేవి. రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి చంద్రబాబు దాదాపు 14సుదీర్ఘ ప్రయాణం చేసి ఉండవల్లిలోని తన నివాసానికి చేరుకున్నారు. 45 ఏళ్ల రాజకీయ జీవితంలో కనీ,విని ఎరుగని విధంగా చంద్రబాబుకు ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. అర్ధరాత్రి అయినా సరే చంద్రబాబును చూడాలని.రాజమండ్రి నుంచి విజయవాడ వరకూ టీడీపీ శ్రేణులు, పెద్ద ఎత్తున మహిళలు రోడ్లపై తెల్లవార్లు వేచివున్నారు. కొందరు గజమాలలతో సత్కరించారు. ఇంకొందరు రోడ్డుపైనే కొబ్బరి కాయలు కొట్టి ఘన స్వాగతం పలికారు. ఆయన రాకతో ఉండవల్లి జనసంద్రంగా మారిపోయింది.ఒక మహానాయకుడికి వేలాది మంది తరలి వచ్చితెల్లవార్లు రోడ్ల పై సంఘీభావం తెలపడం కన్నా గౌరవం ఏముంటుంది? ఒక్క మాటలో చెప్పాలి అంటే చంద్రబాబు జన్మ ధన్యమైంది.

చంద్రబాబు నాయుడు మధ్యంతర బెయిల్పై జైలు నుంచి విడుదల కావడంతో అభిమానులు, టీడీపీ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. 52 రోజులుగా రాజమహేంద్రవరం జైలులో వున్న చంద్రబాబు బయటకు రావడంతో అందరిలోనూ ఆనందం వెల్లి విరిసింది. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాబు బయటకు రావాలని పూజలు,దీక్షలు,యాగాలు,యజ్ఞాలు చేస్తున్నారు. వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతూ చంద్రబాబుకు అండగా నిలిచారు. టీడీపీ అధినేతపై పెట్టిన కేసు అక్రమమంటూ గట్టిగా తమ వాణిని ప్రజల్లో బలంగా వినిపించారు. ఊరు,వాడా ఆందోళనలు చేపడుతూ హెూరెత్తించారు.ఈ నేపథ్యంలో చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ రావడంతో అభిమానుల్లో ఉద్వేగం ఉప్పొంగింది. నాయకులు, కార్యకర్తలు భావోద్వేగానికి గురయ్యారు. తమ అధినేత బయటకు వచ్చారన్న ఆనందంతో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కేక్లు కట్ చేసి, స్వీట్లు పంచి పెట్టి హర్షాతిరేకాలు తెలిపారు. తమ నాయకుడు చంద్రబాబు జైలు నిర్బంధం నుంచి బయటకు రావడంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు కొండంత బలాన్ని, ధైర్యాన్ని, ఉత్సాహాన్ని ఇస్తుంది. ఒకపక్క నాయకుడు మీద అక్రమ కేసుల దాడి, మరో పక్క జనం లోకి వెళ్లకుండా పోలీసులను ఉసిగొల్పి కల్పిస్తున్న అవరోధాలు తెలుగుదేశం నాయకులను,కార్యకర్తలను ఆందోళనలకు గురి చేశాయి. అందుకే చంద్రబాబు అక్రమ కేసు నిర్బంధం పై తెలంగాణ రాష్ట్రంలో కనిపించిన పోరాటం,ఆంధ్రప్రదేశ్లో కనిపించకపోవడానికి జగన్ ప్రభుత్వ నిర్బంధమే. చంద్రబాబు మీద పెడుతున్న అక్రమ కేసులన్నీ రాజకీయ కక్షతో పెట్టినవేనని ప్రజలు తెలుసుకొన్నారు. దొంగ కేసులని ప్రజల మనస్సుల్లోబలమైన అభిప్రాయం ఏర్పడింది.బలమైన రాజకీయ పక్షం తెలుగుదేశం పార్టీని అణచి వెయ్యడం ద్వారాతానూ రాజకీయ లబ్దిపొందాలని చూస్తున్న జగన్ కుట్రలను జనం గ్రహించారు.

అధికారంలో ఉన్న జగన్ తమకు గిట్టని చంద్రబాబు ను వేధించడానికి అనైతికమైన, ద్వేషపూరితమైన పద్ధతులను అనుసరిస్తున్నారు.అందుకు చట్టాలే అనుమతిస్తున్నాయో, చట్టాలను అన్వయించడంలో న్యాయస్థానాలే పొరపాటు చేస్తున్నాయో తెలియదు కానీ, నేరం రుజువు కాకుండానే ఆధారాలు చూపకుండా చంద్రబాబు శిక్ష అనుభవించారు. కక్ష సాధించడం కోసం ఎంతటి తీవ్రమైన చర్యకు అయినా జగన్ పాల్పడతారో తెలియ చెప్పే సంఘటన చంద్రబాబు బలవంతపు అరెస్టు. ప్రజల సంపదను కాపాడటం కోసం,ప్రజాసమస్యల పై,ప్రజల పక్షాన ఉద్యమించే చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించారు. ప్రజలు తమకు కట్ట బెట్టిన అధికారాన్ని ప్రజల బాగోగుల కోసం కాకుండా ప్రత్యర్థుల పై రాజకీయ ప్రతీకారాలకు వినియోగించే విధానాన్ని ప్రజలు అర్థం తెలుసుకోవాలి. అసమర్ధ పాలనతో ప్రతిష్ట మసక బారింది.రాష్ట్ర వ్యాప్తంగా తన పరిపాలన పట్ల పెరుగుతున్న వ్యతిరేకత పట్ల జగన్ కళ్ళల్లో, ఆయన శిభిరంలో కలవరం మొదలైంది. తన ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్దపడ్డారన్న విషయం గ్రహించిన సియం జగన్ రెడ్డి లో అక్కసు,అసహనం పెరిగిపోతున్నాయి. నిరాశా, నిస్పృహ అలుము కున్నాయి. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన పాపం నుండి ప్రజల దృష్టి మళ్లించెందుకు ప్రజల కళ్ళకు గంతలు కట్టేందుకు ప్రతి పక్ష నాయకుడు చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నది జగన్ ప్రభుత్వం.ప్రతీకార రాజకీయంపై చూపిస్తున్న పట్టుదల,రాష్ట్రాభివృద్ది పై,ప్రజా ప్రయోజనాలు నెరవేర్చడం పై చూపడంలేదు.గతంలో రాష్ట్రాన్ని చాలామంది ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని పరిపాలించారు. ఈ విధమైన కక్ష సాధిపులతో ఏ ముఖ్యమంత్రి పరిపాలించలేదు. కక్ష సాధించడమే లక్ష్యంగా పెట్టుకొన్నది. అధికార పార్టీ పిర్యాదు చెయ్యడమే అలస్యం విచారణ లేకుండా ప్రతిపక్షాన్ని వేధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నది పోలీసు వ్యవస్థ. స్కిల్ డెవలప్ కేసు లో తాడు బొంగరం లేని, ఆధారాలతో సంభంధం లేకుండా వున్నపళంగా చంద్రబాబుని అరెస్టు చేయాల్సిన అవసరం ఏమిటి?పగతో పొరలు కమ్మిన జగన్ కళ్ళల్లో వికృతానందం చూడటానికి సిఐడి బరితెగించి వ్యహరించింది.సిఐడి వారు జగన్ కి ప్రవేటు సైన్యంలా పని చేస్తున్నారు. చట్టానికి విధేయులుగా ఉండాల్సిన పోలీసులు జగన్ రెడ్డికి పాదపూజ చెయ్యడానికి పోటీ పడుతున్నారు. గురివింద గింజ తన కింద నలుపు ఎరుగదు అన్నట్లు నంగనాచి మాటలెన్నో చెప్పే జగన్ 20019 ఎన్నికల అఫిడవిట్ ప్రకారం 38 కేసుల్లో నిందితుడు బెయిల్ పై బయట వున్న పెద్ద మనిషి తనకు అంటిన అవినీతి బురదని చంద్రబాబుకు బలవంతంగా పూలమాలని చూస్త మరోసారి అరాచకం చేసి మళ్లీ అధికారంలోకి రావాలి అంటే చంద్రబాబును ఎన్నికల వరకు జైల్లోనే నిర్బధించాలి. ఒకవేళ చంద్రబాబు బెయిలు మీద బయటకు వస్తే, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనకుండా అడ్డుకోవాలని, ప్రతిపక్షాన్ని అనైతికంగా అణచివేసి ఏకపక్షంగా అధికారంలోకి రావాలన్నతమ కుట్రలు పన్నుతున్నారు.అందుకే చంద్రబాబు బెయిలుమీద బయటికి రాగానే వేసిన అఫిడవిట్ తో తన నైజాన్ని బయటపెట్టుకున్నారు.ఎవరైనా ఐదేళ్లు పరిపాలించినప్పుడు తన పరిపాలన ద్వారా ప్రజలకు చేసిన మేళు సాధించిన విజయాలు చెప్పుకొని ప్రజలను ఓట్లు అడిగి అధికారంలోకి రావాలని చూస్తారు. తన చేతకాని పరిపాలనలో ప్రజలకు చేసింది ఏమిటో చెప్పు కోలేక అక్రమ కేసులు పెట్టి ప్రతిపక్ష నాయుడుని జైలులో నిర్బంధించి అధికారంలోకి రావాలని చూడటం అంటే జగన్ చేతకాని తనానికి అర్ధం పడుతుంది. ఎవరైనా ప్రజా బలం ఉంటే ప్రజాస్వామ్య బద్దంగా గెలవడానికి ప్రయత్నం చేయాలి. చంద్రబాబుపై వరుసగా కేసులు మీద కేసులు పెడుతున్నారు. ఏమి లేకపోయినా పాత అంశాలను వెలికితీసి ఏదో ఉన్నట్లు సృష్టించి అక్రమ కేసులు పెట్టి వీలైనంత ఎక్కువ కాలం జైల్లో ఉంచి ఎన్నికల్లో గెలవాలని ఉబలాట పడుతున్నారు.నాలుగున్నరేళ్లుగా మౌనంగా వుండి మరి కొద్దీ రోజుల్లో ఎన్నికలు జరగ బోతుండగా చంద్రబాబు పై అక్రమ కేసులు పెడుతున్నారు అంటే జగన్ నైజం ఏమిటో అందరికీ అర్ధం అవుతుంది.ప్రతిపక్షాన్ని దెబ్బతీసి. అధికారంలోకి రావాలన్నదే జగన్ వ్యూహమని స్పష్టమైంది. స్కిల్ డెవలేప్ మెంట్ కేసులో చంద్రబాబును అరెస్టు చేసి రిమాండుకు పంపిన వెంటనే వరుసగా అంగళ్లు అల్లర్లు, ఫైబర్ నెట్, ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులు పెట్టగా వాటిలో ఉపశమనం లభించిన వెంటనే మరో కొత్త కేసు మద్యంలో స్కామ్ అంటూ మరోకటి సృష్టించారు. ఒకదానిలో బెయిలు వచ్చినా, మరో కేసులో జైలుకు పంపాలన్నదే జగన్ ఉద్దేశ్యం కనిపిస్తోంది.

చంద్రబాబుకు స్కిల్ కేసులో మధ్యంతర బెయిల్ రావడాన్ని కూడా ఏమాత్రం జీర్ణించుకోలేక వైసిపి నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. హైకోర్టు బెయిలు ఇచ్చినా వారు చెప్పిన విధంగా కండీషన్లు విధించాలి అన్న విధంగా హైకోర్టులో పిటీషన్లు వేస్తున్నారు. చంద్రబాబు చేతులు కట్టేసి, నోరు కుట్టేసే వ్యూహం రచించి హైకోర్టులో ఒక అఫిడవిట్ దాఖలు చేయ్యడం దారుణం. చంద్రబాబు ట్రీట్మెంట్కే పరిమితం కావాలని,రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొన వద్దని పిటీషన్ వేశారు. కానీ చంద్రబాబును రాజకీయంగా కట్టడిచేద్దామనుకున్న సీఐడీ కోరిక నెరవేరలేదు. సీఐడీ కోరిన షరతులపై కోర్టు సానుకూలంగా స్పందించలేదు. బెయిల్ ఇచ్చినప్పుడు కోర్టులు కొన్ని షరతులు పెట్టడం సహజం.అందులో భాగం గానే చంద్రబాబు అనారోగ్య కారణాలవల్ల తాత్కాలిక బెయిలు ఇస్తూ కోర్టు కొన్ని షరతులు విధించింది. ఆ షరతులు సరిపోవని, మరికొన్ని విధించాలని ఆగమేఘాల మీద సీఐడీ అఫిడవిట్ వేశారు.మరి సిఐడి వారు ఎందుకంతగా అత్యుత్సాహం చుపిస్తున్నారో అర్ధం కావడం లేదు. చంద్రబాబు పై సిఐడి కూడా ఎందుకు కక్ష సాధింపుతో వ్యవహరిస్తోంది. మధ్యంతర బెయిల్పై బయటకొచ్చిన చంద్రబాబు రాజకీయపరమైన సమావేశాలు జరపొద్దని పిటీషన్లు వేస్తున్న జగన్ మాత్రం బెయిల్పై మీద బయట వుండి ఏదైనా చెయ్యవచ్చు. జగన్ కి మాత్రం షరతులు వర్తించవు.ఆయనమాత్రం సాక్షులను ప్రభావితం చెయ్యవచ్చు. అక్రమాస్తుల కేసుల్లో జగన్ బెయిల్పై వచ్చినప్పుడు నాంపల్లి సీబీఐ కోర్టు అనేక షరతులు విధించింది. ఈ కేసుతో సంబంధం ఉన్నవారిని, సాక్షులను ప్రభావితం చేసేలా వ్యవహరించవద్దని స్పష్టం చేసింది. కానీ షరతులను జగన్ తుంగలో తొక్కారు. అయా కేసుల్లో తనకు సహకరించిన వారందరికీ ప్రభుత్వ పరంగా అనేక మేళ్లు చేశారు.అయినా న్యాయస్థానాలు ఏమి స్పందించ లేదు.కానీ చంద్రబాబు మాత్రం రాజకీయాలు మాట్లాడకూడదు. అక్రమాస్తుల కేసుల్లో జగన్ 16 నెలలపాటు జైలులో ఉండి బెయిల్పై బయటికి వచ్చినా పెద్దగా జన స్పందన కనిపించలేదు.కానీ చంద్రబాబుకు బెయిల్ లభించిన వెంటనే రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంబరాలు చేసుకున్నాయి.చంద్రబాబుకు హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంపై రెండు తెలుగురాష్ట్రాల్లో తెలుగు తమ్ముళు రోడ్లపైకి వచ్చిన తమ్ముళ్లు బాణసంచా కాల్చుతూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.తెలుగు ప్రజలు కోరుకున్నట్లే నిజమే గెలిచిందని, కోట్లాది ప్రజల ప్రార్ధనలు ఫలించి చంద్రబాబు బయటకు వచ్చారంటూ టీడీపీ శ్రేణులు,అభిమానులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్సీ ఎస్టీలను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం.. జీవి

**వినుకొండ (చైతన్యరథం) :** రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ లను జగన్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం బుధవారం వినుకొండ పట్టణంలోని 12వ వార్డులో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు ఆయుబ్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించగా జీవి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీలకు చెందాల్సిన వేలకోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళితులకు తీరని ద్రోహం చేశారని వివరించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేకించి అమలు చేసిన స్వయం ఉపాధి పథకాలన్నీ అరాచక వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించడమే కాకుండా, ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లకు నిధులు ఇవ్వకుండా పేరని ద్రోహం చేశారని విమర్శించారు. ఎస్సీ ఎస్టీలతోపాటు బీసీ ముస్లిం మైనారిటీలకు కూడా నిర్దయం చేశారని దుయ్యబట్టారు. దళితులకు ద్రోహం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పేదలు త్వరలోనే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కీం లో ఎటువంటి తప్పు చేయని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుని అన్యాయంగా ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం జైల్లో పెట్టిందని, ఎప్పటికైనా నిజమే గెలుస్తుంది అన్నారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అవినీతి అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని విమర్శించారు. వినుకొండ పట్టణానికి శాశ్వత త్రాగునీటి పరిష్కారానికై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 161 కోట్లు నిధులు తీసుకొస్తే ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నాలుగున్నర ఏళ్ల పాలనలో శాశ్వత త్రాగునీటి పథకానికి మంగళం పాడి చెరువు కట్టలను వెడల్పు చేసి పట్టణ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. పొలిటికల్ రియల్ ఎస్టేట్ చేస్తూ ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమంగా కోట్లు దండుకున్నాడని అన్నారు. 5 వేల మంది పట్టణ పేదలకు ఏడు కిలోమీటర్ల దూరంలో ఇళ్ల స్థలాలు ఇచ్చి అన్యాయం చేయడమే కాక, ప్రభుత్వ భూములను ప్రభుత్వానికి అన్ని కోట్లు దండుకున్న పెద్ద అవినీతి పరుడు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అని దుయ్యబట్టారు. టీడీపీ హయాంలో వినుకొండ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మించడమే కాక డ్రైనేజీలు, త్రాగు నీటి పథకాలు, నిరుద్యోగులకు కార్పొరేషన్ ద్వారా




రుణాలు, ఉద్యోగ ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుండి రూపాయి నిధులు కూడా తీసుకురావటం చేతకాని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు టీడీపీ హయాంలో వచ్చిన నిధులతో పనులు చేస్తూ అన్ని తానే చేసినట్టుగా గొప్పలు చెప్పుకుంటూ ప్రచారం చేసుకోడాన్ని ఆయన తప్పు పట్టారు. దళితులను, అన్ని వర్గాల బీసీ ముస్లిం మైనారిటీలను మోసం చేస్తున్న అరాచక వైసిపి ప్రభుత్వానికి ప్రజలు త్వరలో తగిన గుణపాఠం చెప్పటం ఖాయమని ,జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను మేనేజ్ చేయడంలో పీహెచ్డీ చేశారని 10 సంవత్సరాలుగా వ్యవస్థల మేనేజ్ చేసి బెయిల్ పై తిరుగుతున్నారని అవినీతి చేసి వేల కోట్లు కాజేసినాడన్నారు.

చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసులకు మధ్యంతర బెయిల్ వచ్చినందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరూ పండగ చేసుకుంటున్నారని. జగన్మోహన్ రెడ్డి బాబుకి బయతకు రాకుండా ఎన్నో రకాలుగా ప్రయత్నాలు చేసి వ్యవస్థలు మేనేజ్ చేయాలని చూశారని. అలాగే సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ కూడా బాబుకి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామన్నారు.

## అడ్డగోలుగా అధికారంలోకి రావడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్న జగన్



- మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య

నందిగామ (చైతన్యరథం) : నందిగామ పట్టణం కాకాని నగర్ నందు బుధవారం నాడు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయం నందు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు మరియు పోలింగ్ బూత్ ఏజెంట్లు, పట్టణ తెదేపా కౌన్సిలర్లు మరియు తెదేపా నేతలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ముసా యిదా ఓటర్ లిస్టును పోలింగ్ బూత్ ఏజెంట్ క్షుణ్ణంగా పరిశీలన చేయాలని, యుద్ధానికి పసుపు సైనికులు సిద్ధం కావాలి.. ఒక్క ఛాన్స్ మాయతో రాష్ట్రం దివాలా తీసింది. అధికారాన్ని అడ్డుపెట్టుకొని చేయని నేరానికి నారా చంద్రబాబు నాయుడుని 53 రోజులపాటు జైలులో నిర్బంధించి రాక్షసానందం పొందాడని ఆమె వాపోయారు. నారా చంద్రబాబు నాయుడు రాజమండ్రి నుంచి బయలుదేరి విజయవాడ వచ్చేవరకు అడుగడుగున జననీరాజనాలు, అధినేతను చూడాలని రోడ్డు పొడుగునా మహిళలు, యువత, ప్రజానీకం బారులు తీరారు. నందిగామ పట్టణ ఎలక్షన్ పోల్ మేనేజ్మెంట్ మరియు సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా కత్తురోజు శ్రీనివాసచారిని తంగిరాల సౌమ్య నియమించారు.

## వైసీపీ అరాచక ప్రభుత్వంపై విసుగు చెందిన ప్రజలు

- చంద్రబాబు పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు
- చంద్రబాబు ఉంటేనే సంక్షేమం, అభివృద్ధి అని నమ్ముతున్నారు
- ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు
- మల్లేనిపల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ప్రారంభం



ధర్మవరం (చైతన్యరథం) : వైసీపీ అరాచక ప్రభుత్వంపై అన్ని వర్గాల వారు విసిగిపోయారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. టిడిపి రాష్ట్ర అధిష్టానం సూచన మేరకు ధర్మవరం మండలం మల్లేనిపల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వెళ్లిన పరిటాల శ్రీరామ్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి శ్రీరామ్ ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాన్ని పంపిణీ చేశారు. ఏ పథకం వలన ఎంత లబ్ధి చేకూరుతుంది ఏ ఇంట్లో ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారన్న అంశాల గురించి వివరిస్తూ శ్రీరామ్ ముందుకు సాగారు. మీ భవిష్యత్తుకు టిడిపి ఎలా గ్యారెంటీగా ఉంటుందన్నది అర్థమయ్యేలా వివరించారు. గతంలో కేవలం కొంతమందికి మాత్రమే పథకాలు అందు తున్నాయని.. కానీ ఇప్పుడు ప్రతి ఇంట ఏ పథకం ఎందుకు అందుతుంది. వారికి నెలకు కలిగే లబ్ధి ఎంత ఏడాదికి ఎంత.. ఐదేళ్లలో ఎంత మేర మీ కుటుంబానికి చేరుతుందన్నది వివరంగా శ్రీరామ్ అర్థమయ్యేలా చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీల్లో కోతలు విధిస్తూ అందరికీ అన్ని ఇచ్చామని పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు అన్ని వర్గాలకు ఇబ్బందులు కలిగేలా ఈ పాలన సాగుతోందని విమర్శించారు. అందుకే వైసీపీ ప్రభుత్వం పై ప్రజలు విసిగిపోయి ఉన్నారన్నారు. చంద్రబాబు వస్తేనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమనేది ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని శ్రీరామ్ అన్నారు. చంద్రబాబును అక్రమంగా జైల్లో ఉంచాలన్న ఆగ్రహం ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఆయన ఇన్నేళ్ల పాలనలో ఏ రోజు అవినీతి చేయలేదని ఒక మచ్చ కూడా లేని వ్యక్తిని 53 రోజుల పాటు జైల్లో బంధించారన్న ఆగ్రహం అన్నిచోట్ల ఉందన్నారు. ఆయన విడుదలైన తర్వాత గ్రామ గ్రామాన సంబరాలు జరిగాయని ప్రజల్లో ఆయన బలమైన ముద్ర వేసుకున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా వైసీపీకి ఓటమి ఉంటుందని చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని శ్రీరామ్ అన్నారు.

## డెల్టా ప్రాంత నీటి కోసం ఇరిగిషన్ శాఖతో ఎందుకు ప్రసన్న మాట్లాడడు?

- రైతుల మొదటి పంట కోసం మంత్రిని కలిసే దమ్ము ప్రసన్నకు లేదా..
- మొదటి పంటకు నీళ్ళు ఇవ్వక పోతే కలక్టరేట్ ముట్టడి చేస్తాం
- సాగునీటిని ఇవ్వలేని అసమర్థ పాలన చేస్తున్న జగన్ ప్రభుత్వం
- కోవూరు ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి



కోవూరు (చైతన్యరథం): డెల్టా ప్రాంత రైతుల హక్కులకోసం మొదటి పంట నీటికోసం కనిగిరి రిజర్వాయర్‌లో నీటిని పరిశీలించి మేము ప్రశ్నించినందుకు ప్రసన్న కుమార్‌రెడ్డి కలక్టర్‌ని కలిసి మాయ చేస్తున్నారని, ఎందుకు మంత్రిని కలిసి నీళ్ళు అడగడం లేదు అని ప్రశ్నించారు. సోమశిలలో నీళ్ళు లేవు కాబట్టి డెల్టా కి నీళ్ళు ఇవ్వలేము అని చెప్తున్న ప్రభుత్వం ఈక్రస్టాన్ ఛానల్ గేట్ నుండి ఆగస్ట్ నెల నుండి నేటి వరకు దాదాపుగా 1.5 టి.ఎం. సి.ల నీరు వృధాగా పోతుంటే కనీసం పట్టించుకునే నాథుడే లేక పోవడం ఈ ప్రభుత్వానికి ఈ శాసన సభ్యులు ప్రసన్నకుమార్ రెడ్డి కి రైతుల పట్ల ఉన్న చిత్త శుద్ధి ఏపాటిదో తెలుపుతుందని తెలిపారు. డెల్టా ప్రాంత రైతుల హక్కులకోసం మొదటి పంట నీటి కోసం ఎక్కడి దాకా అయినా పోరాటం చేస్తామని, నీళ్ళు ఇవ్వక పోతే కలక్టరేట్ ముట్టడి చేస్తామని తెలిపారు. తెలుగు గంగ నుండి చెన్నై త్రాగు నీటి కోసం నీళ్ళు ఇస్తే మనకు నీళ్ళు ఉండవు కాబట్టి రైతులు పంటలు వేయవద్దు అని చెప్పడం దుర్మార్గమని తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక వాటా కింద చెన్నైకి ఇవ్వాల్సిన నీళ్ళు ఇవ్వకుంటే మనం ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. ముందు మన రైతుల అవసరాలను తీర్చాలని లేని పక్షంలో రైతులతో కలక్టరేట్ ముట్టడి చేస్తామని పోలంరెడ్డి దినేష్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గన్నారు.

## ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారంటీ బాబు షూరిటీ

- నియోజకవర్గ ఇంచార్జి బి.కె పార్థసారథి



పెనుకొండ (చైతన్యరథం): 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి బికె.పార్థసారథి ప్రారంభించారు. పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని 11,12, వార్డు నందు బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలసి ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను అందించి వివరించారు. అనంతరం పార్థసారథి మాట్లాడుతూ 45 రోజులపాటు పెనుకొండ నియోజక వర్గంలోని అన్ని మండలాలలోని గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే వారికి ఏడాది 15000 రూపాయలు, అడబిడ్డనిధి క్రింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్‌లు ,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 20 లక్షల మంది నిరుద్యోగులకు నెలకు 3000 నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏడాదికి 20000 ఆర్థిక సాయం తదితర పథకాలతో ప్రతి ఇంటికి ఏడాదికి 1,22,000 రూపాయల ఆర్థికసాయం చేయబోతున్నారని తెలియజేశారు.

## నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో

## బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

- ప్రజావేదికలో మహాశక్తి పథకాలను వివరించిన ఇంచార్జి

పాలకొండ (చైతన్యరథం): సీతంపేట మండలం వజ్జాయి గూడ పంచాయతీ పరిధిలో గల జాజ్జువ గ్రామంలో, నియోజకవర్గ ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, క్లస్టర్(2) యూనిట్(4) ఆధ్వర్యంలో బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం, ప్రజావేదిక నిర్వహించడం జరిగింది. జయకృష్ణ మాట్లాడుతూ రాబోయేది టీడీపీ ప్రభుత్వమని పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి పథకాలను అమలుపరుస్తామని.. అడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకి నెలకు 1500 రూపాయలు అందిస్తామని అన్నారు. తల్లికి వందనం పేరున ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి సంవత్సరానికి 15 వేల రూపాయలు అందిస్తామని అన్నారు. అన్నదాత పథకం క్రింద ప్రతి రైతుకి 20వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తామని అన్నారు. యువగళం పేరుతో డిగ్రీ చదివి నిరుద్యోగులుగా ఉన్న వారికి నెలకి 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి అందిస్తామని అన్నారు. ప్రతి ఒక్క ఇంటికి దీపం పేరుతో సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు పూర్తిగా ఉచితంగా ఇస్తామని అన్నారు. ప్రతి మహిళకి జిల్లాలో ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పిస్తామని అన్నారు. పేదలను సంపన్నులుగా చేసే బాధ్యత బాబు తీసుకుంటారనికావున ప్రతి ఒక్కరూ కూడా మన చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని ఆయన పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయడమే మన లక్ష్యమని పార్టీ క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మక చంద్ర శేఖర్ క్లస్టర్ ఇంచార్జ్ ఐటీడీపి కోఆర్డినేటర్ హిమరక పవన్, ప్రచారకర్త తోయిక సంధ్య రాణి, మాజీ ఎంపీటీసీ ఆరిక సువర్ణ, బిడ్డిక స్వామీనాయుడు, సుందర రావు, కూరంగి వరలక్ష్మి నిమ్మక కృష్ణ,సవర కృష్ణ,నిమ్మక కాంతా రావు,సవర అనిల్,సవర భాస్కర్ రావు,సవర కృష్ణ రావు, నిమ్మక అప్పలనాయుడు, క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్,బూత్ ఇంచార్జ్, గ్రామా కమిటీ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, వివిధ హెూదాలలో ఉన్న పెద్దలు టీడీపీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అమలాపురంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం



అమలాపురం (చైతన్యరథం) : నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం ఎన్. కొత్తపల్లి గ్రామం లో అమలాపురం నియోజక వర్గ టీడీపీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం లో ఆనందరావు మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించి, ఇంటింటికి వెళ్లి కారపత్రాలను పంపిణి చేసి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరిగేలా నానాజీ, తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.కోటలో బాబు షూరిటి - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

**- నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి**

ఎస్.కోట (చైతన్యరథం) : శృంగవరపుకోట మండలం, ఎస్.కోటలోని పెద్ద వీధిలో 5వ యూనిట్ ఇంఛార్జ్ నానిగిరి రమణా 27వ బూత్ కన్వీనర్ వసంత సత్యారావు అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు ఆదేశాలు మేరకు నవంబర్ 1 నుండి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని పునః ప్రారంభించి శృంగవరపు కోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టో పథకాల గురించి ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంచుతూ వివరించారు. ఈ సందర్భంగా ప్రజా వేదిక నుండి ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి 53 రోజులు తరువాత బయటకు రావడం చాలా పార్టీ అభిమానులకు ఆనందాన్ని కలిగిస్తుంది, అయినప్పటికీ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పరిమితం అయ్యేలా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న నియంత పాలనపై నియోజక వర్గంలో ఉన్న రాష్ట్ర స్థాయి నుండి గ్రామ బూత్ స్థాయి వరకు వివిధ హోదాల్లో ఉన్న



తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసి ప్రజలకు వివరించాలని సూచించారు. అదేవిధంగా క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్ల పరిధిలో ఉన్న ఓటరు జాబితాలను పరిశీలించి దొంగ ఓట్లను గుర్తించాలని, టీడీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తే, వాటిని మరల చేర్పించాలని సూచించారు. కొత్త ఓట్లపైన ప్రత్యేకంగా దృష్టి సారించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో శృంగవరపు కోట మండల పార్టీ అధ్యక్షులు జీ.ఎస్.నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, ఎస్.కోట పట్టణ పార్టీ అధ్యక్షులు కోనేదం మల్లేశ్వరరావు, క్లస్టర్ కోఆర్డినేటర్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపు గంటి శ్రీనివాసు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు వాకాడ బాల ఈశ్వర్ భరత్ (బాలు), బూత్ కన్వీనర్ వసంత సత్యారావు, మోపాడ చిన్నికృష్ణ, గనివాడ వెంకటరమణ, శ్రీను, గ్రామ పెద్దలు, రైతులు, టీడీపీనాయకులు, కార్యకర్తలు, యువత, అధిక సంఖ్యలో మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాబుతోనే రాష్ట్రం బాగు

**- అభివృద్ధి బాంధవుడికి అండగా ఉందాం**

**- నరసరావుపేట ఐటీడీపీ శ్రేణుల అధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం**

నరసరావుపేట (చైతన్యరథం) : రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి, ప్రజల్ని ప్రపంచంలోనే అగ్ర గాములుగా నిలపాలనే తపన కలిగిన చంద్ర బాబును గెలిపించుకున్నపుడే రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని నరసరావుపేట ఐటీడీపీ శ్రేణులు పేర్కొన్నారు. నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆదేశాల మేరకు నరసరావుపేట మండలం ఇక్కుర్తి గ్రామం లో ఐటీడీపీ శ్రేణులు 'బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంపద సృష్టించడం తెలిసిన వారికి మాత్రమే సంపద పంచే అర్హత ఉంటుందని జగన్ రెడ్డికి సలహాలిచ్చిన ప్రశాంత్ కిశోర్ చెప్పాక అయినా జగన్ రెడ్డి సిగ్గుపడాలన్నారు.



# దగాకోరు జగన్ రెడ్డి దుమ్ముదులుపుతాం..

**- కక్ష సాధింపు కోసమే చంద్రబాబు నాయుడు, కొల్లు రవీంద్ర పై మద్యం కేసు**

**- వీరంకి వెంకట గురుమూర్తి**




విజయవాడ(చైతన్యరథం) : కల్తీ మద్యం అమ్మకాలతో బడుగు బలహీన వర్గాల ప్రాణాలు తీస్తున్న జగన్ రెడ్డి గత ప్రభుత్వ హయాంలో ఏదో జరిగిపోయింది అంటూ కేసు నమోదు చేయడం ముమ్మాటికీ కక్ష సాధింపేనని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. ఈ మేరకు విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మద్యం పాలసీ పై అజయ్ కళ్ళం రెడ్డి సంతకం చేసిన తర్వాతే క్యాబినెట్ నిర్ణయం చేశారని, అలాంటప్పుడు చంద్రబాబు నాయుడు కొల్లు రవీంద్ర పై దొంగ కేసులుఎలా పెడతారని ప్రశ్నించారు. జీవోలు ఇచ్చినటువంటి అజయ్ కల్లం రెడ్డిని ఎందుకు ముద్దాయిగా చేర్చలేదో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కొల్లు రవీంద్ర పై కేసు పెట్టడం బీసీలపై కక్ష సాధింపు చర్య కాదా అని ప్రశ్నించారు. దేశంలో ప్రపంచంలో ఎక్కడా దొరకని అత్యంత ప్రమాదకరమైన మద్యం జగన్ రెడ్డి ఏపీలో అమ్ముతూ ప్రజల ప్రాణాలు తీస్తున్నాడు.

జగన్ రెడ్డి కల్తీ బ్రాండ్ల వల్ల రాష్ట్రంలో దాదాపు 40 లక్షల మంది ఆరోగ్యం పాడైంది. 30 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. అందులో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలే ఎక్కువగా ఉన్నారు. పేదల ప్రాణాలు తీసిన జగన్ రెడ్డికి పేదల గురించి మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. మద్య నిషేధం చేస్తానని అధికారులకు వచ్చిన జగన్ రెడ్డి మద్య నిషేధాన్ని గాలికొదిలి దాదాపు రెండు లక్షల కోట్ల మద్యం అమ్మకాలు సాగించాడు. అందులో లక్ష కోట్లు దోచుకున్నాడు. నిజంగా తెలుగుదేశం హయాంలో మద్యం కుంభకోణం జరిగిందని నమ్మితే నాటి అమ్మకాలపై, నేడు జరుగుతున్న నమ్మకాలపై స్వాతంత్రం విడుదల చేసే దమ్ముందా. రూపాయి అవినీతి లేనిచోట చంద్రబాబుని 53 రోజులు జైల్లో పెట్టారు. ఇప్పుడు మరో కేసు పెట్టి చంద్రబాబునాయుడుని, కొల్లు రవీంద్రని నిందితులుగా చేర్చడం సిగ్గుచేటన్నారు.

# రాష్ట్రంలోని వ్యవస్థలన్నిటిని నిర్వీర్యం చేసిన జగన్‌రెడ్డి

**- సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వివరించి కరపత్రాలను అందజేసిన మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్ర గౌడ్**



**గుంతకల్లు (చైతన్యరథం):** రాష్ట్రంలోని వ్యవస్థలన్నిటిని నిర్వీర్యం చేసి, ప్రజలందరిని జగన్‌రెడ్డి అంధకారంలోకి నెట్టేశాడని నియోజకవర్గం ఇంచార్జ్, శాసన సభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ ఆరోపించారు. గుంతకల్లు మండలం నరసాపురం గ్రామంలో టీడీపీ శ్రేణులతో కలిసి ఇంటింటికి ప్రచారం చేసి టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే మధ్యవర్తితో సంబంధం లేకుండా నేరుగా సూపర్ సిక్స్ పథకాలు అందుతాయని 'బాబు ష్యూరిటీ భవిషత్తుకు గ్యారెంటీ' రిజిస్ట్రేషన్ నిర్వహించి పత్రాలను అందజేశారు. జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ.. జగన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అసెంబ్లీ సాక్షిగా రాజధాని నిర్మాణానికి 30 వేల పైన ఎకరాలు భూమి కావాలని అధికారం చేపట్టిన చెప్పిన వెంటనే మాట తప్పి మూడు ముక్కలు చేశాడని, కక్ష సాధింపు రాజకీయాలు చేస్తూ ఏ తప్పు చేయని చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించి జైలుకు పంపారని ప్రజలకు ప్రజావేదిక ఏర్పాటు చేసి వివరించారు, వ్యవస్థలన్ని నిర్వీర్యం చేసి పాలన సాగిస్తూ అప్పుల్లోకి నెట్టాడని, చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి లో ముందుకు వెళ్తుందని ఇంటింటికి వెళ్లి తెలియజేశారు... ఈ కార్యక్రమంలో గుమ్మనూరు వెంకటేష్,పాల మల్లికార్జున, శివయ్య,ప్రతాప్ నాయుడు, గోపాల్, నాగరాజు, అంజనేయులు, కొట్టాల వలి,రామలింగయ్య, సుంకన్న, సూర్య నారాయణ, సూరి, నారాయణ, దేవేంద్ర, ఈశ్వరయ్య, రాముడు, బీమలింగా, మల్లికార్జున, ఓబిలేశు, రామకృష్ణ గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : కొండయ్య

**చీరాల (చైతన్యరథం) :** చీరాల పట్టణం పేరాల ప్రాంతంలోని 10వ వార్డు నందు చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎం ఎం కొండయ్య, ఇంటింటికి భవిష్యత్ గ్యారెంటీ పథకాలను వివరించి తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసే పథకాల వివరాలను ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేస్తూ వివరించారు. ఈ సందర్భంగా మహిళలు కూడా తెలుగు దేశం ప్రభుత్వం వస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని మన జీవితాలు బాగు పడతాయని కూడా వారు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో వార్డు తెలుగు దేశం పార్టీ నాయకులు గుత్తికొండ వెంకయ్య, పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీ కొంద్రు రత్నబాబు, ఐటీడీపీ ప్రెసిడెంట్ బిట్రా చైతన్యకుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నరాల తిరుపతి రాయుడు, అవ్వారు సాంబయ్య, విష్ణు



మొలకల మధుబాబు, దగ్గుబాటి వెంకటరావు, గుంటూరు మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో సైకో జగన్‌ను గద్దె దించుదాం

**- మాజీ ఎమ్మెల్యే పాణ్యం టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి పిలుపు**

పాణ్యం (చైతన్యరథం): సైకో జగన్ ని వచ్చే ఎన్నికల్లో గద్దె దించి, టీడీపీ కి ఓటు వేయాలని ప్రజలకు పాణ్యం మాజీ ఎమ్మెల్యే పాణ్యం టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి పిలుపునిచ్చారు. తడకనపల్లే గ్రామం లో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించిన గౌరు చరిత రెడ్డి పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం తడకనపల్లే గ్రామం లో టీడీపీ అధిష్టానం ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా ఇంటింటికీ తిరిగి గ్రామంలో కరపత్రాలను ఇస్తూ మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.తడకనపల్లే గ్రామంలో చరితమ్మకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు తెలుసుకొని, టీడీపీ అధికారంలోకి తీసుకొని రావాలని, చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే మన భవిష్యత్తు అని ప్రజలకు ఆమె వివరించారు. జగన్ మోహన్ రెడ్డి కక్షపూరితంగా చంద్రబాబు నాయుడుని స్కిల్ డెవలెప్మెంట్ అనే దానిలో అక్రమంగా అరెస్ట్ చేయించారని,నిన్న మధ్యంతర బెయిల్ మంజూరు తో బాబు జైలు నుండి విడుదల అయి వచ్చారు అని, ఇలాంటి సైకో జగన్ ని వచ్చే ఎన్నికల్లో ఓడించి గద్దె దించి, చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు డి రామాంజనేయులు, తడకనపల్లే సర్పంచ్ సహారా, షఫి,చిన్న ఇదుర్ బాషా, గుర్రప్ప, కాంట్రాక్టం సుల్తాన్, ఈశ్వరయ్య, నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కే పార్వతమ్మ, మాజీ ఎంపీపీ వాకటి మాధవి, మాదేష్, జనసేన పార్టీ గ్రామ నాయకుడు సలాం, ఉలిందకొండ ఇవి రమణ, పెద్దపాడు చిన్న బీచు పల్లి,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, నియోజకవర్గ తదితర గ్రామ నాయకులు కార్యకర్తలు టీడీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





కంకిపాడు మండలం, కంకిపాడు గ్రామం నందు "బాబు ష్యూరిటీ - భవిష్యత్ కు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా మహానాడు వేదికగా ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోను ప్రజలకు తెలియచేసి ఈ నియంత పాలనలో అవినీతి, అరాచకాలను, మహిళలకు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మహాశక్తి పథకాలను ప్రతి ఇంటికి వెళ్ళి వివరిస్తూ...ఈ కార్యక్రమం లో పెనమలూరు నియోజకవర్గ ఇంచార్జి బోడే ప్రసాద్ .మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, టీడీపీ - జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

### కర్నాటకలో కరువు...

# కేంద్రం సాయం చేయడం లేదన్న సీఎం

బెంగళూరు : రాష్ట్రంలో గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో భీకర కరువు పరిస్థితి నెలకొని ఉన్నా కేంద్రం కనికరించడం లేదని ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కావేరి జలాల నిర్వహణ ప్రాధికార ఆదేశాల మేరకు తమిళనాడుకు నీటి విడుదలను నిరసిస్తూ మండ్య జిల్లా రైత హిత రక్షణ సమితి సారథ్యంలో రైతు సంఘాల సమాఖ్య 56 రోజులుగా చేస్తున్న సత్యాగ్రహ ప్రాంగణాన్ని ముఖ్యమంత్రి సిద్దరామయ్య మంగళవారం సందర్శించారు. రైతుల న్యాయ సమ్మతమైన డిమాండ్ల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని పేర్కొన్నారు. కేంద్ర జలవనరులశాఖ రాష్ట్ర రైతాంగం సమస్యలను పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఈసారి నైరుతి రుతుపవనాల జాడ లేకపోవడంతో తీవ్ర వర్షాభావ పరిస్థితి ఏర్పడిందని, కావేరి బేసిన్‌లో రిజర్వాయర్లలోని నీటి ప్రమాణం రోజురోజుకు అడుగంటి పోతోందన్నారు. ఇలాంటి సంక్లిష్ట సమయంలో అన్నదాతలకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం భరోసా ఇచ్చారు. కావేరి జలాలల్లో వాటా కింద తమిళనాడుకు 177.25 టీఎంసీల నీటిని విడుదల చేయాలనే



ఆదేశాలు ఉన్నాయని, ప్రతి నెలా ప్రాధికార తమిళనాడుకు నీటిని విడుదల చేయాలని ఆదేశిస్తోందన్నారు. తగిన ప్రమాణంలో వర్షాలు కురిసి ఉంటే ఎలాంటి సమస్య ఉండేది కాదన్నారు. తొలుత రోజుకు 5వేల క్యూసెక్కులు, ఆపై 3వేల క్యూసెక్కులు, తాజాగా 2,600 క్యూసెక్కుల కావేరి జలాలను తమిళనాడుకు విడుదల చేయాలనే ప్రాధికార ఆదేశాలను అనివార్య పరిస్థితుల్లో అమలు చేయాల్సి వస్తోందని సీఎం వివరించారు. తాగునీరు అవసరాలు తీర్చడంతోపాటు ఖరీఫ్ పంటను రక్షించుకునేందుకు శాయశక్తుల ప్రయత్నం చేస్తున్నామన్నారు. రైతుల కష్టాలు, కడగండ్లు తనకు బాగా తెలుసునని, రైతు పోరాటాల్లో తాను ఎన్నోసార్లు పాలుపంచుకున్నానని సీఎం అన్నారు. అధికారం కోసం రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టబోమన్నారు. అలాంటి పరిస్థితి ఏర్పడితే అధికారం కంటే రైతు సంక్షేమమే తమకు ప్రధానమన్నారు. కరువు పరిస్థితి కారణంగా పంట నష్టాన్ని చెల్లించేందుకు కసరత్తు చేస్తున్నా మన్నారు. చెరకు రైతుల సంక్షేమం కోసం 'మై షుగర్' చక్కెర ఫ్యాక్టరీకి రూ.50కోట్లు విడుదల చేశామని తెలిపారు. రైతన్నలకు ప్రభుత్వం కొండంత అండగా ఉంటుందని, ఈ విషయంలో ఎలాంటి సంశయం అవసరం లేదని సీఎం స్పష్టం చేశారు. 56 రోజులుగా చేస్తున్న సత్యాగ్రహాన్ని విరమించుకోవాలని సూచించారు. సీఎం వెంట వ్యవసాయశాఖ మంత్రి చలువరాయ స్వామి, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు. అంతకుముందు ధర్నాలో పాల్గొన్న రైతుల ఆరోగ్య పరిస్థితిని పేరు పేరునా అడిగి తెలుసుకున్నారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు కేజ్రీవాల్ దీపావళి గిఫ్ట్



న్యూఢిల్లీ: రాజధాని ఢిల్లీలోని మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేసే కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులకు ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దీపావళి గిఫ్ట్ ఇచ్చారు. 5,000 మంది కాంట్రాక్టు పర్మనెంట్ ఉద్యోగాలను పర్మనెంట్ చేస్తున్నట్లు బుధవారంనాడు ప్రకటించారు. కాంట్రాక్టు కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారని, ఈ విధానానికి ముగింపు పలకాలనే సంకల్పంతో ఆప్ సర్కార్ మొదట్నించీ ఉందనిచెప్పారు. బీజేపీ ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్నప్పుడు ఎంతో అవినీతి ఉండేదని, ఇప్పుడు ఉద్యోగులంతా సకాలంలో వేతనాలు పొందుతున్నారని చెప్పారు. 5,000 మంది పారిశుధ్య కార్మికులను పర్మనెంట్ చేయాలనే ప్రతిపాదనను ఈ సమావేశంలో ఆమోదించాం. 2023 జనవరి నుంచి 6,494 మంది కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుల సర్వీసులను క్రమ బద్ధీకరించాం" అని కేజ్రీవాల్ తెలిపారు. సీఎం ప్రకటన తో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికుల కుటుంబాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

### మరాఠా రిజర్వేషన్లపై

## అఖిలపక్షంలో ఏకాభిప్రాయం



న్యూఢిల్లీ : మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే స్పష్టం చేశారు. మరాఠా కోటాపై బుధవారం జరిగిన అఖిలపక్ష సమావేశం ముగిసిన అనంతరం షిండే ఈ మేరకు ప్రకటించారు. సీఎం అధ్యక్షతన జరిగిన అఖిల పక్ష సమావేశం మరాఠా కోటాకు డిమాండ్ చేస్తూ సామాజిక కార్యకర్త మనోజ్ జరాంగే చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షను విరమించాలని ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. మరాఠాలకు రిజర్వేషన్లు వర్తింపచేసేందుకు ప్రభుత్వంతో సహకరించాలని జరాంగేకు అఖిలపక్షం విజ్ఞప్తి చేసిందని సీఎం షిండే తెలిపారు. రిజర్వేషన్ల అమలుకు న్యాయపరమైన విధివిధానాలు ఖరారు చేసేందుకు ప్రభుత్వానికి సమయం అవసరమని, ఈ విషయంలో మరాఠాలు సంయమనంతో వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా, అంతకుముందు ఈ అంశంపై డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు.

## బ్రహ్మోస్ క్షిపణీ పరీక్ష విజయవంతం

న్యూఢిల్లీ: బంగాళాఖాతంలోని యుద్ధనౌక నుంచి సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ను భారత నావికాదళం బుధవారం విజయవంతంగా పరీక్షించింది. కార్యాచరణ సంసిద్ధత కోసం జరిపిన టెస్ట్ ఫైరింగ్ సకాలంలో లక్ష్యాన్ని విజయవంతంగా చేరుకుంది. ఇండియన్ నేవీకి చెందిన తూర్పు కమాండ్‌లోని బంగాళాఖాతంలో ఫైరింగ్ జరిగినట్టు అధికారులు వెల్లడించారు. ఆర్-క్లాస్ డిస్ట్రాయిర్ షిప్, దాని ఆయుధాలు పూర్తిగా దేశీయంగా తయారై ఆత్మనిర్భర్ భారత్‌కు, సముద్రంలో భారత నేవీ ఫైర్ పవర్‌కు సంకేతంగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా చైనా పీఎల్ఏ నేవీ నుంచి ఎదురయ్యే ప్రతికూలతలతో సహా అన్ని సవాళ్లను ఇవి సమర్థవంతంగా ఎదుర్కోనున్నాయి. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఉన్నతాధికారుల సమాచారం ప్రకారం, భారత్-రష్యా సంయుక్త వెంచర్‌గా సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులను ఉత్పత్తి చేస్తున్నాయి. వీటిని జలాంతర్గాములు, నౌకలు, విమానాలు, ల్యాండ్



ప్లాట్‌ఫాం నుంచి 2.8 మ్యాక్ వేగంతో, దాదాపు మూడు రెట్ల ధ్వని వేగంతో ప్రయోగించవచ్చు. ఫిలిప్పీన్స్ వంటి కొన్ని దేశాలకు కూడా బ్రహ్మోస్ క్షిపణులను భారత్ ఎగుమతి చేస్తోంది.

## రైలు, పవర్ ప్రాజెక్ట్‌లను సంయుక్తంగా ప్రారంభించిన మోడీ, హసీనా

న్యూఢిల్లీ: ఇండియా-బంగ్లాదేశ్ మధ్య మైత్రి, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం దిశగా మరో ముందడుగు పడింది. ఇందులో భాగంగా భారత్ సాయం అందిస్తున్న మూడు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా బుధవారంనాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ మూడు ప్రాజెక్టులలో అఖౌర-అగర్తలా క్రాస్ బోర్డ్ రైల్ లింక్, ఖుల్నా-మంగ్లా పోర్ట్ రైల్ లైన్, బంగ్లాదేశ్‌లోని రాంపాల్‌లోని మైత్రీ సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్ యూనిట్-2 ఉన్నాయి. భారత్-బంగ్లా మధ్య మైత్రీ సంబంధాల పటిష్టతలో ఇదొక ముందడుగని ప్రధాని ఆ సందర్భంగా పేర్కొన్నారు. "గత 9 ఏళ్లలో ఇరుదేశాల మధ్య వాణిజ్యం మూడు రెట్లు పెరిగింది. ఈరోజు అఖౌర-అగర్తలా రైల్ లింగ్ ప్రారంభించడం ఒక చారిత్రక ఘట్టం. బంగ్లాదేశ్‌కు, భారత ఈశాన్య ప్రాంతమైన త్రిపురకు మధ్య తొలి రైల్ లింగ్ ఇది. విముక్తి పోరాటం నుంచి కూడా త్రిపురతో బంగ్లాదేశ్‌తో బలమైన అనుబంధం ఉంది. మైత్రీ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ రెండో యూనిట్ ప్రారంభిస్తుండటం కూడా చాలా సంతోషంగా ఉంది" అని మోదీ తెలిపారు. పొరుగుదేశమైన బంగ్లాదేశ్‌తో ఇండియా 'సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్' విధానాన్ని అనుసరిస్తోందన్నారు. బంగ్లాదేశ్ అతిపెద్ద అభివృద్ధి భాగస్వామిగా ఇండియా నిలవడం చాలా గర్వంగా ఉందని, గత 9




ఏళ్లలో 10 బిలియన్ డాలర్ల సాయం అందించామన్నారు. ఉభయదేశాలు సంయుక్తంగా చేపట్టిన ప్రాజెక్టుల విషయంలో బంగ్లా ప్రధానమంత్రి షేక్ హసీనాకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు. రెండు మైత్రీ దేశాల మైత్రీ సంబంధాలకు ప్రతీకగా మూడు కీలక ప్రాజెక్టులను సంయుక్తంగా ప్రారంభిస్తుండటం సంతోషంగా ఉందని, జి-20 సదస్సులు సెప్టెంబర్‌లో తాను హాజరైనప్పుడు ఎంతో ఆదరం చూపిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలని షేక్ హసీనా ఈ సందర్భంగా అన్నారు. భారతదేశ ప్రజలందరికీ ముందస్తుగా దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## జమ్మూకాశ్మీర్‌లో పేలుడు, ముగ్గురు ఆర్మీ జవాన్లకు గాయాలు



పూంఛ్: జమ్మూకశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో లైన్ ఆఫ్ కంట్రోల్ వెంబడి బుధవారంనాడు ఊహించని ఘటన చోటుచేసుకుంది. మందుపాతర పేలి ముగ్గురు భారత ఆర్మీ జవాన్లు గాయపడ్డారు. మెంథార్ సెక్టార్ ఫగ్వారి ప్రాంతంలో బలగాలు పెట్రోలింగ్ చేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. గాయపడిన జవాన్లను ప్రాథమిక చికిత్స కోసం హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అనంతరం గాయాల తీవ్రత దృష్ట్యా ఇద్దరిని ప్రత్యేక వైద్య సౌకర్యాలున్న రాజౌరిలోని మిలటరీ ఆసుపత్రికి తరలించారు. ఎల్ఓసీ సమీపంలోని ఫార్వార్డ్ ఏరియాల్లో చొరబాటు నిరోధక వ్యవస్థ ఉంటుందని, సెక్యూరిటీ చర్యల్లో భాగంగా మందుపాతరలు కూడా అమర్చి ఉంటాయని అధికార వర్గాలు తెలిపాయి. భారీ వర్షాలు వచ్చినప్పుడు కొన్ని మందుపాతరలు డిస్‌ప్లేస్ మెంట్ అవుతుంటాయన్నారు. ఇలాంటి సందర్భాల్లోనే ఊహించని ఘటనలు చోటుచేసుంటాయని తెలిపారు.

## ప్రభుత్వ విజయాలను ప్రచారానికి వాడుకోవద్దు

### మిత్రపక్షాలపై నితీష్ విమర్శలు



పాట్నా: బిహార్ ప్రభుత్వ విజయాలను పార్టీలు వ్యక్తిగత ప్రచారానికి వాడుకోవద్దని సీఎం నితీష్ కుమార్ కోరారు. బిహార్ స్టేట్‌పవర్ (హోల్డింగ్) కంపెనీ లిమిటెడ్ 11వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బుధవారం రూ.14 వేల కోట్ల విలువైన విద్యుత్ ప్రాజెక్టులను ఆవిష్కరించిన ఆయన ఏడు పార్టీలతో కూడిన మహాఘట్ బంధన్ కూటమిపై కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మిత్ర పక్షంలో కొందరు ప్రభుత్వ విజయాలను తమ పార్టీల క్రెడిట్ చెప్పుకుంటున్నారని ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ.. "కేబినెట్ లోని కొందరు మంత్రుల్ని నేను గమనించాను. ప్రభుత్వం చేసిన మంచి పనిని వారి పార్టీకి లబ్ధి చేకూర్చేలా మార్చుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. నేను బీహార్‌లో ఏదైనా మంచి పని చేస్తే వ్యక్తిగత విజయంగా ఎప్పుడూ మాట్లాడలేదు. ఈ విషయాన్ని మంత్రులంతా గుర్తుంచుకోవాలి.

పార్టీలు లబ్ధి పొందాలని చూడకుండా ప్రభుత్వానికి క్రెడిట్ ఇవ్వాలి" అని అన్నారు. బిహార్ కేబినెట్ లో పలువురు రాష్ట్రీయ జనతాదళ్, కాంగ్రెస్ సభ్యులు మంత్రులుగా ఉన్నారు. బీజేపీతో తెగదెంపుల తరువాత నితీష్ మహాఘట్ బంధన్ పేరుతో ప్రభుత్వాన్ని కొనసాగించారు. వారు ప్రభుత్వ విజయాలను పార్టీల ప్రచారానికి వాడుకుంటున్నారని జేడీయూ అధినేత అన్నారు. నితీష్ తన ప్రసంగంలో సీనియర్ మంత్రి బిజేంద్ర యాదవ్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ఆయనకు విద్యుత్తు రంగంపై దాదాపు 2 దశాబ్దాల అనుభవం ఉందని అన్నారు. ఆయన మంత్ర అయ్యాక రాష్ట్రంలో కరెంటు సరఫరా పరిస్థితి మెరుగుపడిందని తెలిపారు. పట్నాలో కూడా పరిస్థితుల్లో మార్పు వచ్చిందన్నారు. రోజుకి 8 గంటల కరెంటే వస్తుందని తన అత్తమామల నుంచి ఫిర్యాదులు వచ్చేవని.. ఇప్పుడు మొత్తం మారిందన్నారు.

# గాజాపై నెతన్యాహు ప్లాన్ ఏంటి?

## వివాదస్పద పత్రాన్ని విడుదల చేసిన వికీలీక్స్



**ఇజ్రాయెల్ :** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో ఉద్దేశపూర్వకంగా లీక్ అయిన పత్రం యొక్క నివేదికలు భారీ వివాదాన్ని సృష్టించాయి. ఈ పత్రం ప్రకారం, ఇజ్రాయెల్ గాజా ప్రజలను ఈజిప్టులోని సినాయ్‌కు పంపాలని యోచిస్తోంది. హమాస్ దాడి జరిగిన వారం తర్వాత, ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ మంత్రిత్వ శాఖ అత్యంత వివాదాస్పదమైన 10 పేజీల పత్రాన్ని సిద్ధం చేసిందని వికీలీక్స్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. పాలస్తీనియన్లను ఈజిప్ట్‌కు పంపేందుకు ప్రణాళిక ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్‌కు తెలియకుండా ఇటువంటి ప్రణాళిక సిద్ధం కాలేదు. గాజాలో నివసిస్తున్న పాలస్తీనియన్లను ఈజిప్టులోని సినాయ్‌కు పంపడం గురించి ప్రణాళిక చర్చిస్తుంది. ప్రణాళిక భూమి వ్యూహాన్ని ఇలా వివరిస్తుంది - గాజాపై భూదాడి ప్రారంభానికి ముందు, ఇజ్రాయెల్ మొదట ఉత్తర గాజా ప్రజలను దక్షిణ గాజాకు వెళ్లమని చెబుతుంది, దీనిని నెతన్యాహు ప్లాన్ చేశారు.

హిబ్రూ వెబ్‌సైట్‌లో పత్రాలు కనుగొనబడ్డాయి. దీని తరువాత, ఆపరేషన్ ఉత్తర గాజా నుండి ప్రారంభమై దక్షిణ గాజా వైపు వెళుతుంది. ఈజిప్ట్ యొక్క దక్షిణ గాజాకు అనుకుని ఉన్న రాఫా క్రాసింగ్ పాయింట్ సైనిక ఆపరేషన్ సమయంలో ఖాళీగా ఉంచబడుతుంది, తద్వారా ప్రజలు అక్కడికి సులభంగా వెళ్లవచ్చు. ఈజిప్ట్‌లోని సినాయ్ ఉత్తర ప్రాంతంలో పాలస్తీనియన్లు బస చేసేందుకు వీలుగా డేరా నివాసాలు మరియు నగరాలు ఏర్పాటు చేయాలి. ఈ పత్రం మొదట హిబ్రూ వెబ్‌సైట్ మెకోమిట్‌లో కనిపించింది. ఈ వెబ్‌సైట్ ప్రకారం, ఈ పత్రం ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ మంత్రిత్వ శాఖ నుండి ధృవీకరణను కలిగి ఉంది.

**బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం తిరస్కరణ**

నెతన్యాహు కార్యాలయం ఈ పత్రం ఒక ఊహాత్మక వ్యాయామం మరియు కాన్సెప్ట్ పేపర్ అని పేర్కొంది. అయితే ఈ పత్రం వెలుగులోకి వచ్చిన తర్వాత పాలస్తీనా మరియు ఈజిప్ట ప్రభుత్వాలు రెండూ తీవ్రంగా విమర్శించాయి. గాజా సమస్యను ఈజిప్ట్ సమస్యగా మార్చాలని ఇజ్రాయెల్ యోచిస్తోందని ఈజిప్ట్ భావిస్తోంది. ఇంత పెద్ద సంఖ్యలో స్థానభ్రంశం చెందిన జనాభా ఈజిప్టులోకి ప్రవేశించడం సమస్యలను సృష్టిస్తుంది.

**పాలస్తీనా ఆందోళనలు**

ఇటువంటి పథకం ద్వారా ఇజ్రాయెల్ మొత్తం గాజాను ఆక్రమించి తమను తరిమికొట్టాలని భావిస్తోందని పాలస్తీనా భావిస్తోంది. పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ ప్రతినిధి నబిల్ అబు రుదైనెహ్ మాట్లాడుతూ.. పాలస్తీనియన్లను ఇలా ఎక్కడికైనా పంపడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని, ఒకవేళ అలాంటి ప్రయత్నం చేస్తే అది జరగనివ్వబోమని, 1948లో జరిగింది పునరావృతం కాబోదని అన్నారు.

**గాజా నివాసితుల భవితవ్యం**

1948లో ఇజ్రాయెల్ ఏర్పడటానికి ముందు జరిగిన యుద్ధంలో, దాదాపు ఏడు లక్షల మంది పాలస్తీనియన్లు తమ ఇళ్లను మరియు ప్రస్తుత ఇజ్రాయెల్ భూభాగం నుండి పారిపోవాల్సి వచ్చింది. పాలస్తీనాలో దీనిని "నక్బా" లేదా విపత్తు అని పిలుస్తారు. ఇప్పుడు ఇజ్రాయెల్ భూభాగంలో ఉన్న ప్రాంతం నుండి పాలస్తీనియన్లు పారిపోయారు, శాంతి ఉన్నప్పుడు వారు తిరిగి వస్తారనే ఆశతో తమ ఇళ్లకు తాళాలు వేసుకున్నారు. అయితే ఇప్పటి వరకు వారు తిరిగి రాలేకపోయారు. ఇజ్రాయెల్ వారిని తిరిగి రావడానికి అనుమతించలేదు. ఆ పాలస్తీనియన్ల జనాభా ఇప్పుడు ఆరు మిలియన్లు మరియు వెస్ట్ బ్యాంక్ కాకుండా, వారు లెబనాన్, సిరియా మరియు జోర్డాన్‌లలో శరణార్థి శిబిరాల్లో నివసిస్తున్నారు. గాజా నివాసితులలో ఎక్కువ మంది పాలస్తీనా శరణార్థులు, వారు ప్రస్తుత ఇజ్రాయెల్ సరిహద్దు ప్రాంతాల నుండి పారిపోయి గాజా చేరుకున్నారు.

**ఇజ్రాయెల్ సైన్యం ఏమి ప్లాన్ చేస్తుంది**

ఇజ్రాయెల్ సైన్యం ఉత్తర మరియు దక్షిణ గాజాలను విభజించడం ద్వారా మొత్తం పాలస్తీనా జనాభాను దక్షిణ గాజాకు పరిమితం చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. ఎందుకంటే ఉత్తర ప్రాంతంలో హమాస్ ప్రధాన కేంద్రాలు ఉన్నాయి. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ హమాస్‌ను పూర్తిగా తుదముట్టించాలని యోచిస్తోంది. ఉత్తర గాజాలోని 11 లక్షల జనాభాలో, యుద్ధం కారణంగా దాదాపు ఎనిమిది లక్షల మంది ప్రజలు దక్షిణ గాజాకు వెళ్లవలసి వచ్చింది. మిస్టర్ నెతన్యాహు యొక్క సినాయ్ ప్రణాళిక వాస్తవానికి అమలు చేయబడితే, అరబ్ దేశాలకు కోపం రాకుండా ఆపడం కష్టం.

## ఇజ్రాయెల్ దాడిలో ఒకే కుటుంబానికి చెందిన మూడు తరాలు మృతి

**యుఎస్:** ఇజ్రాయెల్ మరియు హమాస్ మధ్య కొనసాగుతున్న యుద్ధం వలన గాజాలో ఒకే రోజులో తమ కుటుంబంలోని మూడు తరాలను కోల్పోయిందని యునైటెడ్ స్టేట్స్‌లో నివసిస్తున్న పాలస్తీనా కుటుంబం పేర్కొంది. మీడియాతో మాట్లాడుతూ, మధ్యప్రాచ్యంలో జరుగుతున్న యుద్ధంలో 42 మంది బంధువులు చనిపోయారని తెలిసి వారం రోజులైంది అని తారిఖ్ హమౌదా మరియు అతని భార్య మనల్ చెప్పారు. అక్టోబరు 19న గాజా సిటీలోని షేక్ ఎజ్లీన్ పరిసరాల్లో ఇజ్రాయెల్ వైమానిక దాడిలోనే తమ కుటుంబ సభ్యులు చనిపోయారని వారు నమ్ముతున్నారు. తారిక్ హమౌదా మరియు అతని భార్య మనల్ మిన్నెసోటాలోని మాపుల్ గ్రోవ్‌లో నివసిస్తున్నారు. అక్టోబరు 19న జరిగిన రెండు పేలుళ్లలో తమ ఇంటిని ధ్వంసం చేయడంతో అతని భార్య, సఖల్లాహ్ అనే మొదటి పేరు, నలుగురు సోదరులు, ఒక సోదరి మరియు వారి పిల్లలలో ఎక్కువ మందిని కోల్పోయిందని హమౌదా చెప్పారు. "గత రాత్రి వరకు, ఆమె ఇప్పటికీ ఏమి జరిగిందో నిరాకరిస్తూనే ఉంది." హమౌదా తన భార్యను ఉద్దేశించి చెప్పాడు. "ఆమె తన కుటుంబంలోని ప్రతి సభ్యుడిని ప్రేమిస్తుంది. ఆమె వేసవిని వారితో గడిపింది" అని వివరించాడు, అతను




మరియు అతని భార్య వాస్తవానికి గాజాలోని ఒకే పొరుగు ప్రాంతానికి చెందిన వారమని, అయితే 2004 నుండి యునైటెడ్ స్టేట్స్‌లో నివసిస్తున్నారని చెప్పారు. మనాల్ బంధువు ఇయాద్ అబు షబాన్ కూడా అతని కుటుంబ సభ్యుల మరణం గురించి తెలుసుకుని అదే విధంగా కలత చెందాడు. సౌత్ ఫ్లోరిడాలో నివసిస్తున్న మిస్టర్ షాబాన్, "ఇది మీ ప్రపంచం మొత్తం ఆగిపోయినట్లుగా ఉంది" అని అన్నారు. "ఇది ఒకరు, ఇద్దరు, ముగ్గురు లేదా నలుగురు కాదు - ఇది 42 మంది సభ్యులు, దాని ని ఎదుర్కోవడం చాలా కష్టం" అని అతను అవుట్‌లెట్‌తో చెప్పాడు.

## ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలను తెంచుకున్న బొలీవియా

**గాజా :** గాజాపై అమానుషంగా దాడులు చేస్తున్నందున ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలను తెంచుకున్న మొదటి లాటిన్ అమెరికా దేశంగా బొలీవియా నిలిచింది. బొలివియా కాల్పుల విరమణకు పిలుపునిచ్చింది. దిగ్బంధంలో ఉన్న గాజా స్ట్రిప్‌కు సహాయంతో సరఫరా చేయనున్నట్లు తెలిపింది. ఈ చర్య తీవ్రవాదానికి లొంగిపోవడమేనని ఇజ్రాయెల్ అధికారి ఒకరు తెలిపారు. బొలీవియా ప్రభుత్వం "హమాస్ ఉగ్రవాద సంస్థతో పొత్తు పెట్టుకుందని" లియర్ హైయత్ ఆరోపించారు. బొలీవియా ఉప విదేశాంగ మంత్రి ఫ్రెడ్డీ మమాని మాట్లాడుతూ, "గాజా స్ట్రిప్‌లో జరుగుతున్న




దూకుడు మరియు అసమానమైన ఇజ్రాయెల్ సైనిక దాడిని నిరాకరిస్తూ మరియు ఖండిస్తూ" ప్రభుత్వం సంబంధాలను తెంచుకోవాలని నిర్ణయం తీసుకుంది. "ఆహారం, నీరు మరియు జీవితానికి అవసరమైన ఇతర అంశాల ప్రవేశాన్ని" నిరోధించే ఇజ్రాయెల్ యొక్క దిగ్బంధనానికి ముగింపు పలకాలని దేశం కోరుకుంటోందని ఆయన అన్నారు. గాజా వారాలుగా ఇజ్రాయెల్ ముట్టడిలో ఉంది, ఈజిప్ట్ యొక్క రాఫా క్రాసింగ్ ద్వారా మాత్రమే అవసరమైన సహాయం అప్పుడప్పుడు ప్రజలకు చేరుతుంది.

## అఫ్ఘన్లను బయటికి గెంటేస్తున్న పాకిస్తాన్



**కరాచీ :** దేశంలో చట్టవిరుద్ధంగా ఉన్న విదేశీ పౌరులపై దేశవ్యాప్త అణిచివేత ప్రారంభించడంతో పాకిస్తాన్ అఫ్ఘన్‌లను అరెస్టు చేయడం ప్రారంభించింది. గత రెండు నెలల్లో పాకిస్థాన్‌లోని వేలాది మంది అఫ్ఘన్‌లు తిరిగి అఫ్ఘనిస్థాన్‌కు చేరుకున్నారు. అయితే దశాబ్దాలుగా పాకిస్తాన్‌లోనే నివాసమున్న వారిలో చాలా మంది తమకు తిరిగి వెళ్లడానికి ఏమీ లేదని చెబుతుండగా, మరికొందరు తాలిబాన్ ప్రభుత్వం వైపు తిరిగి వెళ్లడానికి భయపడుతున్నారని చెప్పారు. అబ్దుల్లా అనే అఫ్ఘన్ పాకిస్తాన్‌ను వదలి వెళ్లిపోతున్నాడు. తాను తన 22 మంది కుటుంబ సభ్యులను దేశం నుండి బయటకు తీసుకురావడానికి ట్రక్కును అద్దెకు తీసుకున్నాడు. వారిలో 20 మంది పాకిస్తాన్‌లో జన్మించారని అయన చెప్పారు. "రష్యన్ యుద్ధం ప్రారంభమైనప్పుడు నేను మొదట్లో ఇక్కడికి వచ్చాను, నేను ఇటుక బట్టీలో కూలీగా పని చేసేవాడిని. అఫ్ఘనిస్తాన్‌లో ఉద్యోగావకాశాలు తక్కువగా ఉన్నాయి," అని అతను బీబీసీకి చెప్పాడు. "ఇల్లు విడిచి వెళ్లిపోతున్నందుకు చాలా బాధగా ఉంది.. వదిలిపెట్టి వెళ్లిపోతున్న బాధను మాటల్లో చెప్పలేను.. మా ఇల్లు మట్టితో, మనమే కట్టుకున్నాం.. అక్కడ చాలా చెట్లు నాటాను.. నా ఇరుగుపొరుగు, స్నేహితులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. క్రూరమైన ప్రభుత్వం మమ్మల్ని దేశాన్ని విడిచిపెట్టేలా చేస్తోంది" అని వాపోయాడు.

పాకిస్తాన్ నాలుగు మిలియన్లకు పైగా అఫ్ఘన్ వలసదారులు మరియు శరణార్థులకు నివాసంగా ఉంది, వీరిలో దాదాపు 1.7 మిలియన్ల మంది డాక్యుమెంట్లు లేనివారు అని అధికారులు తెలిపారు. అఫ్ఘనిస్తాన్ పొరుగు దేశంగా, 1979 సోవియట్ దండయాత్ర నుండి 2021లో ఇటీవలి తాలిబాన్ తిరిగి వచ్చే వరకు నాలుగు దశాబ్దాలుగా ప్రజలు భద్రత కోసం సరిహద్దుల గుండా పాకిస్తాన్‌కు వస్తున్నారు. మ్నెస్టీ ఇంటర్నేషనల్‌తో సహా మానవ హక్కుల సంఘాలు బహిష్కరణ విధానాన్ని విమర్శించాయి. నమోదు ప్రక్రియలో గణనీయమైన జాప్యం కారణంగా, పాకిస్తాన్‌కు కొత్తగా వచ్చిన చాలా మంది గుర్తించబడిన గుర్తింపు పత్రాలను పొందలేకపోయారు.


CBN IS
BACK
CBN IS